హైదరాబాద్ వార్త



# గ్యాస్ సిలిండర్ ఆటో బోల్తా

హైదరాబాద్, జనవరి 8 ప్రభాతవార్త : లంగర్‌హౌస్‌లో పెను ప్రమాదం తప్పింది. టిప్పుఖాన్ పూల్ వద్ద గ్యాస్ సిలిండర్ల ఓవర్ లోడ్‌తో వెళ్తున్న ట్రాలీ ఆటో బోల్తా పడింది. రోడ్డుపై సిలిండర్లు చెల్లాచెదురుగా పడిపోవడంతో ఆటుగా వెళ్లే ప్రయాణికులు భయాందోళనకు గురయ్యారు. అసలేం జరిగిందనే విషయం తెలుసుకునేలోపే గ్యాస్ సిలిండర్లు రోడ్డుకు ఇరువైపులా చెల్లాచెదురుగా పడిపోయాయి. ఆటో డ్రైవర్‌కు ఎలాంటి ప్రమాదం జరగలేదు. స్వల్ప గాయాలతో బతికి బయటపడ్డారు. గ్యాస్ సిలిండర్లు రోడ్డుపై పడిపోవడంతో ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. అక్కడే ఉన్న కొందరు స్థానికులు బోల్తాపడిన ఆటోను పైకి లేపి..డ్రైవర్‌కు ప్రాథమిక చికిత్స అందించారు. ఓవర్ స్పీడ్ వల్లనే ఆటో అదుపు తప్పి బోల్తా కొట్టిందని పేర్కొంటున్నారు.

## ఘనంగా గురుగోబింద్ వేడుకలు



బాలం రాయిలో శ్రీ గురు గోబింద్ వేడుకల్లో పాల్గొన్న తెలంగాణ సిఖ్ భక్తులు

కంటోన్మెంట్, జనవరి 8 ప్రభాతవార్త: ప్రకాశ్‌పురబ్ 356వ శ్రీ గురు గోబింద్ మహోత్సవాలు ఆదివారం సికింద్రాబాద్ బాలంరాయి క్లాసిక్ గార్డెన్‌లో బారీ ఎత్తున గురుగోబింద్ సిఖ్ వేడుకలు జరిగాయి. అధ్యక్షుడు ఎస్.బల్‌దేవ్‌సింగ్ బగ్గా, ప్రధాన కార్యదర్శి ఎస్. జగ్‌మోహన్ సింగ్, ఉపాధ్యక్షులు హర్పిత్ సింగ్‌ల ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో నగరంలోని వివిధ ప్రాంతాల్లో నివాసం ఉంటున్న సిఖ్ ప్రతినిధులు ఈ వేడుకల్లో పాల్గొన్నారు. ఈ ఉత్సవాలు ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు జరిగాయి.

## రాష్ట్రంలో రానున్నది బిజెపి ప్రభుత్వమే
### కేంద్రమంత్రి జి.కిషన్‌రెడ్డి




నూతన సంవత్సరం డైరీ, క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న జి.కిషన్‌రెడ్డి

సైఫాబాద్, జనవరి 8 ప్రభాతవార్త: రాష్ట్రంలో పెన్షన్‌దారుల, ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని కేంద్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జి.కిషన్‌రెడ్డి చెప్పారు. తెలంగాణ రిటైర్డ్ ఎంప్లాయిస్ అండ్ టీచర్స్ అసోసియేషన్ (ట్రేటా) ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సరం డైరీ, క్యాలెండర్‌ను ఆదివారం నాడిక్కడ మంత్రి ఆవిష్కరించి మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలో రానున్నది బిజెపి ప్రభుత్వమని, విశ్రాంత ఉపాధ్యాయ, ఉద్యోగుల సమస్యలు పరిష్కారమవుతాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో ట్రేటా అధ్యక్షుడు పూరి వెంకటయ్య, ప్రధాన కార్యదర్శి పి.విజయ్‌కుమార్, నాయకులు ఎన్.రాములుముదిరాజ్, జయంత్‌రెడ్డి, బాలచందర్, రవిశంకర్, ఎం.అంజిరెడ్డి, అనిరుద్రారెడ్డి, మత్యంరెడ్డి పాల్గొన్నారు.

## పాతబస్తీలో పతంగుల విక్రయాలు



చార్మినార్, జనవరి 8 ప్రభాతవార్త : సంక్రాంతి పండుగ సమీపిస్తుండటంతో చార్మినార్ సమీపంలోని గుల్జారాహౌస్‌లో జోరుగా పతంగుల (గాలి పటాలు) అమ్మకాలు జరుగుతున్నాయి. సంక్రాంతి రోజున ప్రజలు ఎంతో ఉత్సాహంతో గాలి పటాలను ఎగురు వేస్తారు.గుల్జారాహౌస్ ప్రాంతంలో సంక్రాంతి సందర్బంగా ప్రత్యేకంగా దుకాణాలు ఏర్పాటు చేసి పలు రకాల పతంగులను వ్యాపారులు విక్రయిస్తున్నారు. మరో ఐదు రోజులలో సంక్రాతి పర్వదినం రానుండటంతో యువకులు గుల్జారాహౌస్‌లోని పతంగుల దుకాణాలలో పెద్ద ఎత్తున గాలి పటాలను ఖరీదు చేస్తున్నారు.రాజకీయ నాయకులు,క్రికెట్ ఆటగాళ్లు,సినిమా హీరోలు ఫోటోలు ఉన్న గాలి పటాలు జోరుగా అమ్మకాలు జరుగుతున్నాయి.పతంగులతో పాటుగాలి పటాలు ఎగురు వేయటానికి ఉపయోగించే దారాలను యువకులు,చిన్న పిల్లలు ఎంతో ఉత్సాహంతో కొనుగోలు చేయటంతో దుకాణాలు రద్దీగా ఉంటున్నాయి.




బాక్సింగ్ చాంపియన్ సాధించిన నికిత్ జారీన్‌ను నిజాం క్లబ్‌లో సన్మానిస్తున్న టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి, చిత్రంలో మధుయాష్కీ, షబ్బీర్ అలీ

సీసీటీవీ కెమెరాల నిర్వహణలో నిర్లక్ష్యం...

సీసీటీవీ కెమెరాల నిఘా విషయంలో నగరానికి ప్రత్యేకత ఉంది. ఎన్నో నేరాలకు సంబంధించిన దర్యాప్తుల్లో సీసీటీవీ ఫుటేజీలు ఎంతో సాయపడుతున్న విషయం వాస్తవం. కానీ, ఈ సీసీటీవీ కెమెరాల నిర్వహణలో పోలీసులకు ఏ మాత్రం ఆసక్తి లేనట్లు తెలుస్తోంది. ఎందుకంటే నగరంలో ఏర్పాటైన సీసీటీవీ కెమెరాల్లో దాదాపు సగం పనిచేయడం లేదన్న విషయం బయటకు వచ్చింది. సమాచార హక్కు చట్టం కింద ఈ వివరాలు కావాలంటూ ఎస్ క్యూ మసూద్ అనే వ్యక్తి దర్యాప్తు చేసుకోగా, సిటీ పోలీసు చీఫ్ పబ్లిక్ ఇన్ఫర్మేషన్ ఆఫీసర్ నుంచి వివరాలు అందాయి. ఈ వివరాలను మసూద్ మీడియాతో పంచుకున్నారు. నగర పోలీసు కమిషనరేట్ పరిధిలో మొత్తం **10,957** కెమెరాలు ఏర్పాటు చేశారు. వీటిల్లో ప్రస్తుతం **4,402** పనిచేయడం లేదు. ప్రతి పోలీసుస్టేషన్ పరిధిలో సీసీటీవీ సిస్టమ్ అడ్మినిస్ట్రేషన్ అనే వ్యవస్థ ఉంటుంది. రోజువారీ ఆయా సీసీటీవీ కెమెరాల పనితీరును పోలీసులు పర్యవేక్షిస్తుండాలి. రోజువారీ పర్యవేక్షణ సమయంలో ఏదైనా కెమెరా పనిచేయడం లేదని, విజువల్స్ రికార్డు అవ్వడం లేదని గుర్తిస్తే టెన్నీషియన్లకు చెప్పి మరమ్మతులు చేయించాల్సి ఉంటుంది. అంతేకాదు. ప్రతీ సీసీటీవీ కెమెరాకు సంబంధించి ఫుటేజీని **30** రోజుల వరకు స్టోర్ చేయాలి.

### చైన్ స్నాచర్ల కోసం
# పోలీసుల గాలింపు

## కానీ ఏం లాభం?

**అడుగడుగునా సీసీటీవీ కెమెరాలు**

**మరమ్మతులు చేయించడంలో ఆసక్తి చూపని పోలీసులు**



హైదరాబాద్, జనవరి 8 ప్రభాతవార్త : చైన్ స్నాచర్ల కోసం పోలీసులు గాలింపు కొనసాగిస్తున్నారు. శనివారం ఉదయం నగరంలో రెండు గంటల వ్యవధిలో ఆరు చోట్ల చైన్ స్నాచింగ్‌కు పాల్పడిన విషయం తెలిసిందే. బైక్‌లపై వచ్చి మహిళల మెడలో గొలుసులు లాక్కొని పరారయ్యారు. ఉప్పల్, నాచారం, ఉస్మానియా యూనివర్సిటీ, సీతాఫల్ మండి, హబ్సీగూడ, నామాలగుండులో ముగ్గులు వేస్తున్న మహిళలు, వాకింగ్‌కు వెళ్తున్న మహిళలు, ఒంటరిగా ఉన్న మహిళలను లక్ష్యంగా చేసుకుని దుండగులతు స్నాచింగ్‌కు పాల్పడినట్లు తెలుస్తోంది. స్నాచింగ్‌కు పాల్పడింది ఢిల్లీ లేదా యూపీ, రాజస్తాన్ ముఠాల పనే అయివుంటుందని పోలీసులు అనుమానిస్తున్నారు. నిందితుల కోసం విస్తృతంగా గాలిస్తున్నారు. రైల్వేస్టేషన్లు, విమానాశ్రయం, సరిహద్దు ప్రాంతాల్లో తనిఖీలు నిర్వహిస్తున్నారు. ఘటన జరిగిన ప్రాంతాల్లో సీసీ కెమెరాలను పరిశీలించి 18 కోట్ల ఉన్న సీసీ ఫుటేజీలను సేకరించినట్లు సమాచారం. నిందితులు వినియోగించిన ద్విచక్ర వాహనాలకు నెంబర్‌ప్లేట్‌లు లేకపోవడంతో వాహనాలను గుర్తించేందుకు పోలీసులు కసరత్తు మొదలు పెట్టారు.

**నగరంలో పోలీసుల విస్తృత తనిఖీలు..** నగరంలో పోలీసులు విస్తృత తనిఖీలు నిర్వహించారు. శనివారం రెండు గంటల్లో ఆరు చైన్ స్నాచింగ్‌లు చేశారు. ఈ నేపథ్యంలో పోలీసులు విస్తృతంగా తనిఖీలు నిర్వహించారు. రోడ్లపై భారికేట్లు ఏర్పాటు చేసి అర్ధరాత్రి నుంచి ఉదయం వరకు బైకర్లను చెక్ చేశారు. బంజారాహిల్స్, అసిఫ్‌నగర్, టప్పాచబుత్ర, ప్రధాన కూడళ్లలో తనిఖీలు నిర్వహించారు. దీంతో సరైన పత్రాలు, నంబర్ ప్లేట్లు లేని వాహనాలను భారీగా పట్టుకున్నారు. అనుమానితులను ప్రశ్నించారు.

ఈ సీసీటీవీ కెమెరాలను తెలంగాణ పబ్లిక్ సేఫ్టీ మెజర్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ యాక్ట్ కింద ఏర్పాటు చేశారు. ఏవైనా పెద్ద నేరాలు చోటు చేసుకున్నప్పుడు సీసీటీవీ కెమెరాలు కీలకంగా వ్యవహరిస్తుండగా, వీటి పట్ల పోలీసుల్లో నిర్లక్ష్యం నెలకొనడం విచారకరమన్న అభిప్రాయాలు వినిపిస్తున్నాయి. వాస్తవానికి ఈ సీసీటీవీ కెమెరాలన్నింటినీ సెంట్రల్ పోలీసు కమాండ్ కంట్రోల్ నుంచి పర్యవేక్షిస్తుంటారు. అయినా కానీ, సగానికి సగం కెమెరాలు పనిచేయకపోవడాన్ని ఎవరూ పట్టించుకుంటున్నట్లు లేదు. మరోవైపు ఇప్పటికీ కొన్ని ప్రాంతాల్లో సీసీటీవీ నిఘా లేకపోవడం గమనార్హం.

## భూ వ్యవహారంలో
## అంబర్‌పేట సిఐ సుధాకర్‌పై కేసు నమోదు

వనస్థలిపురం, జనవరి 8 ప్రభాతవార్త : నగర శివారులో భూమి ఇప్పిస్తానని మోసం చేసిన అంబర్‌పేట ఇన్స్పెక్టర్ సుధాకర్, రాజేష్‌గౌడ్‌లపై వనస్థలిపురం పోలీసులు కేసు నమోదు చేసారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం బిఎన్‌రెడ్డినగర్‌కు చెందిన విజయంత్ అమెరికాలో నివాసముంటున్నాడు. చింతలకుంటకు చెందిన సస్పెండైన విఆర్ఓ రాజేష్‌గౌడ్ విజయంత్ తమ్ముడు రవికాంత్ ద్వారా పరిచమయ్యాడు. దీంతో కందుకూరు శివార్లలో 10 ఎరాల భూమి ఇప్పిస్తానని రాజేష్‌గౌడ్ విజయంత్‌తో చెప్పి రూ. 55 లక్షలు తీసుకున్నాడు. అంబర్ ఇన్స్పెక్టర్ సుధాకర్‌తో రాజేష్‌గౌడ్‌కు పరిచయమైంది. 6 నెలలు గడుస్తున్నా భూమి ఇప్పించడంలేదని విజయంత్ రాజేషగౌడ్‌ను అడిగాడు. రాజేష్ భూమి ఇప్పిస్తానని మాయమాటలు చెబుతుండడంతో ఇటీవల విజయంత్ నగరానికి వచ్చి రాజేష్‌ను తన డబ్బు తనకివ్వాలని అడిగాడు. రాజేష్ స్పదించకపోవడంతో విజయంత్ వనస్థలిపురం పోలీసులకు ఫిర్యాదు చేసాడు. అంబర్ సిఐ సుధాకర్, రాజేష్‌గౌడ్‌లు తనకు భూమి ఇప్పిస్తానని మోసం చేసి 55 లక్షలు తీసుకున్నారని ఆరోపిస్తూ పోలీసులకు ఫిర్యాదు చేసాడు. విజయంత్ ఫిర్యాదు మేరకు పోలీసులు రాజేష్‌గౌడ్, సిఐ సుధాకర్‌లపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

**విజయంత్‌తో తనకెలాంటి సంబంధం లేదు : సిఐ సుధాకర్**

ఎల్‌బినగర్‌లోని తన నివాసాన్ని 2022లో రాజేష్ అనే వ్యక్తి విక్రయించానని తన ఇల్లు అమ్ముకోవడం కూడా తప్పా అని అంబర్‌పేట సిఐ సుధాకర్ వివరణ ఇచ్చాడు. నా టింటికి బ్యాంక్ లోన్ ఉంటే రూ. 45 లక్షలు నేరుగా రాజేష్ బ్యాంకుకు చెల్లించాడని పేర్కొన్నారు. అయితే ఆ డబ్బులు విజయంత్ నుండి తీసుకుని కట్టాడన్నారు. విజయంత్‌నుండి అప్పుగా తీసుకున్నాడా, ఇంకేమైనా ఉందా అన్న విషయం తనకు తెలియదన్నాడు.

**పేదలను ఆదుకునేందుకు స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావాలి : పిడమర్తి రవి**

కంటోన్మెంట్, జనవరి 8 ప్రభాతవార్త: అకలి మంటలతో అలమటిస్తున్న పేదలను, అనాధలను, చలికి దుప్పట్లు లేక సతమతం అవుతున్న నిరుపేదలను ఆధుకునేందుకు స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావాలని ఎస్సీకార్పోరేషన్ మాజీచైర్మన్ పిడమర్తి రవి తెలిపారు. ఆదివారం బొల్లారం 4వ వార్డులోని రామ్ నగర్ ప్రాంతాల్లో నివాసం ఉంటున్న పేదలకు పి.ఎస్. ఆర్. చారిటబుల్‌ట్రస్ట్ సహకారంతో పేదలకు పిడమర్తి చేతుల మీదుగా దుప్పట్లు పంపిణీ చేశారు.

# ప్లాస్టిక్ ఫ్రీ సిటీకి ఆమడదూరంలో మహానగరం

**50 మైక్రాన్లలోవున్న ప్లాస్టిక్ కవర్ల నిషేధాన్ని విధించినప్పటికీ పూర్తిస్థాయిలో అమలుకావడం లేదు**

- **అన్ని చోట్లా అన్ని వస్తువులకూ ప్లాస్టిక్ సంచులే**
- **యథేచ్ఛగా 50 మైక్రాన్లలోపు కవర్ల వినియోగం**
- **నిస్తేజంగా సర్కారు విభాగాలు**

హైదరాబాద్, జనవరి 8 ప్రభాతవార్త : మహానగరంలో పండ్లు.. కూరగాయలు.. మాంసం.. నిత్యావసరాలు, దుస్తులు, కొనుగోళ్లు ఏవైనా అన్ని చోట్లా అన్ని వస్తువులకూ ప్లాస్టిక్ సంచులే దిక్కు. ఈ విపరిణామం గ్రేటర్ సిటీజనులకు శాపమే అవుతోంది. గ్రేటర్‌లో ప్లాస్టిక్ భూతం కోరలు చాస్తోంది. పేరుకు నిషేధం అమల్లో ఉన్నా బహిరంగ ప్రదేశాలు, నివాస సముదాయాలు, మార్కెట్లు, మాల్స్..ఎక్కడ చూసినా 50 మైక్రాన్ల లోపు మందం కలిగిన ప్లాస్టిక్ కవర్లే దర్శనమిస్తున్నాయి. అనధికారిక అంచనా ప్రకారం సిటీజనులు రోజుకు రెండు కోట్ల ప్లాస్టిక్ కవర్లను వినియోగిస్తున్నారని పర్యావరణవేత్తలు పేర్కొంటున్నారు. నిషేధం అమలులో జిహెచ్‌ఎంసి, శివారు మున్సిపల్ కార్పొరేషన్లు, పరిశ్రమలు, పిసిబి తదితర విభాగాలు సీరియస్‌గా దృష్టి సారించకపోవడం..సిజీజనులు, వ్యాపారుల్లో అవగాహన లేమి నగరవాసుల పాలిట శాపంగా మారుతోంది. గ్రేటర్‌లో ప్లాస్టిక్ ఫ్రీగా మార్చాలన్న నిర్ణయం అమలు చేసే విషయంలో ఇటు ప్రభుత్వ విభాగాలు, అటు వ్యాపారుల, మరో వైపు పౌరసమాజం నిస్తేజంగా మారింది. దీంతో ఒకవైపు పర్యావరణం, మరోవైపు మానవ ఆరోగ్యం తీవ్రంగా ప్రభావితమవుతోంది.

**గ్రేటర్ పరిధిలో 50 మైక్రాన్లలోవున్న ప్లాస్టిక్ కవర్ల నిషేధాన్ని విధించినప్పటికీ పూర్తిస్థాయిలో అమలవుతున్న దాఖలాలు కనిపించడం లేదు.బల్దియా అధికారులు దాడులు చేసి అక్రమార్కులపై తరచూ జరిమానాలు విధిస్తున్నప్పటికీ వ్యాపారుల్లో మార్పు కనిపించడంలేదు. ఇక మహానగరం పరిధిలో సుమారు వెయ్యికి పైగానే ప్లాస్టిక్ కవర్ల తయారీ సంస్థలుండగా..వీటిలో నిబంధల ప్రకారం అనుమతి పొందిన కంపెనీలు సగమైనా లేవన్నది పరిశ్రమల శాఖ వర్గాల వాదన. అంటే ప్లాస్టిక్ కవర్ల తయారీ మొదలు వినియోగం వరకు ఎక్కడా పరిష్ట నిఘా, నియంత్రణ, కఠిన శిక్షణలు, అవసరగావాన లేకపోవడంతో ప్లాస్టిక్ మహమ్మారిని తరిమికొట్టడంలో ఆయా విభాగాలు చతికిలపడుతున్నట్లు స్పష్టమవుతోంది.**

**కోట్లలో ప్లాస్టిక్ కవర్ల వినియోగం..**

గ్రేటర్ జనాభా కోటికి చేరువైంది. ప్రతీ వ్యక్తి దైనందిన జీవితంలో కూరగాయలు, పండ్లు, ఇతర నిత్యావసర సరుకులు, షాపింగ్ అవసరాలకు సరాసరిన రెండు చొప్పున వివిధ మందాలు కలిగిన ప్లాస్టిక్ కవర్లు వినియోగిస్తు న్నట్లు పర్యావరణవేత్తతలు అంచనా వేస్తున్నారు. గ్రేటర్ పరిధిలో రోజుకు సుమారు రెండు కోట్ల ప్లాస్టిక్ కవర్లు వినియోగిస్తుండడం పల్ల ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వినియోగిస్తున్న కవర్లలోనూ 50 మైక్రాన్ల కంటే తక్కువ మందం గల కవర్లే సింహభాగం ఉంటున్నాయి.ఈ కవర్లు గాలి, నీరు, నేత భూగర్భజల కాలుష్యానికి ప్రధానంగా కారణమవుతున్నాయని పర్యావరణవేత్తలు ఆందోళన వ్యక్తం చేస్తుండడం గమనార్హం.

**ప్లాస్టిక్ కవర్లకు కేరాఫ్ అడ్రస్ ఈ ప్రాంతాలే...**

నగర శివార్లలోని పారిశ్రామిక వాడలైన కాటేదాన్, మైలార్‌దేవ్‌పల్లి, జల్‌పల్లి, పాతనగరంలోని కొన్ని ప్రాంతాల్లో 50 మైక్రాన్ల కంటే తక్కువ మందం కలిగిన ప్లాస్టిక్ కవర్లను ఉత్పత్తిచేసే కంపెనీలు సుమారు వెయ్యికి పైగానే ఉన్నాయి. వీటిల్లో నిత్యం 500-700 టన్నుల మేర ప్లాస్టిక్ కవర్లను ఉత్పత్తిచేసి వీటిని ఏపి, కర్నాటక, మహారాష్ట్ర ప్రాంతాలకు గుట్టుచప్పుడు కాకుండా రవాణాచేస్తున్నారు. వీరి ఆగడాలపై పరిశ్రమలశాఖ, పిసిబి, జిహెచ్‌ఎంసి, శివారు ప్రాంత మున్సిపల్ కార్పొరేషన్లు చూసీ చూడనట్లు వదిలేస్తుండడం గమనార్హం. గ్రేటర్ పరిధిలో సుమారు 6వేల కిలోమీటర్ల మేర మురుగునీటి పైపులైన్లు, మరో 1500 కిలోమీటర్ల మేర నాలాలు విస్తరించి ఉన్నాయి. ఇటీవల జిహెచ్‌ఎంసి, జలమండలి విభాగాలు ఆయా వైపులైన్లు, నాలాల్లో పూడికతీత పనులు చేపట్టాయి. ఈ పనుల్లో భాగంగా తొలగిస్తున్న ఘన వ్యర్థాల్లో సుమారు 30 శాతం ప్లాస్టిక్ కవర్లే దర్శనమిస్తున్నట్లు సంబంధిత అధికారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గృహ,వాణిజ్య, పారిశ్రామిక సముదాయాలు, మాల్స్, రెస్టారెండ్ల నుంచి పెద్దమొత్తంలో ప్లాస్టిక్ కవర్లు తొలుత చెత్తలో అటు నుంచి క్రమంగా మురుగునీటి వైపులైన్లు, నాలాల్లోకి చేరి..మురుగు ప్రవాహానికి తరచూ ఆటంకాలు తలెత్తుతున్నాయి. మురుగునీరు ఉప్పొంగి సమీప కాలనీలు, బస్తీలను ముంచెత్తుతుండడంతో స్థానికులు, పాదచారులు, వాహనదారులు నానా అవస్థలు పడుతున్నట్లు స్పష్టం చేస్తున్నారు.

## కుటుంబ పాలన అంతమొందించాలి: ఈటల రాజేందర్



సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే ఈటల రాజేందర్

మెహిదీపట్నం, జనవరి 8, ప్రభాతవార్త : రాష్ట్రంలో కుటుంబ పాలన కొనసాగుతుందని, కుటుంబ పాలన అంతమొందించేందుకు యువత నడుం బింగించాలని మాజీ మంత్రి, హుజురాబాద్ ఎమ్మెల్యే ఈటల రాజేందర్ అన్నారు. బీజేపీ గోల్కొండ జిల్లా బీజేవైఎం కార్యకర్తల సమావేశాన్ని ఆదివారం కార్వాన్ నియోజకవర్గం మోహినిఫంక్షన్ హాల్‌లలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ మంత్రి, హుజూరాబాద్ ఎమ్మెల్యే ఈటల రాజేందర్ హాజరై మాట్లాడారు. రాష్ట్రంలో కుటుంబ పాలన కొనసాగుతుందన్నారు. ఉద్యమకారులను విస్మరించిన ప్రభుత్వం ఏదైనా ఉందంటే అది బీఆర్ఎస్ ప్రభుత్వమేనన్నారు. ఉద్యమకారులను విస్మరించి తెలంగాణ ఉద్యమాన్ని తిట్టిన నాయకులకు బీఆర్ఎస్ పారీలో స్థానం ఉందన్నారు. ఇది తెలంగాణ ప్రజలు గమనించాలన్నారు. తెలంగాణలో రానున్నది బీజేపీ ప్రభుత్వమేనాన్నారు. బీజేవైఎం కార్యకర్తలంతా సమిష్టిగా పనిచేస్తూ ముందుకు సాగాలని కోరారు. నాయకులు పాండు యాదవ్, అమర్‌సింగ్, గుడిమల్కాపూర్ కార్పొరేటర్ దేవర కరణాకర్, జియాగూడ కార్పొరేటర్ బోయిని దర్శన్, బోడి అశోక్ కుమార్ యదవ్, కట్ల అశోక్, కార్యకర్తలు పాల్గొన్నారు.





బన్సీలాల్‌పేట మెట్లబావి వద్ద ఆదివారం సందర్శకుల రద్దీ

# వందల ఎకరాల భూమిని కబ్జాకు గురికాకుండా కాపాడాలి

**అధికార పార్టీ గ్రామ సర్పంచ్ సిఎంకు విజ్ఞప్తి ✪ తనకు ప్రాణరక్షణ కల్పించాలి: తిరుమలవాసు**

సైఫాబాద్, జనవరి 8 ప్రభాతవార్త: వేల కోట్ల రూపాయల విలువగల వందల ఏకరాల భూమిని కబ్జాకు గురికాకుండా అడ్డుకుంటున్నందుకు తన ప్రాణాలకే ముప్పువచ్చిందని, తగిన రక్షణ కల్పించాలని అధికార పార్టీకి చెందిన ఒక గ్రామ సర్పంచ్ రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్‌కు విజ్ఞప్తి చేశారు. ఈ భూకుంభకోణంపై ఒక స్వతంత్ర సంస్థతో సమగ్రంగా విచారణ జరిపించి నిందితులపై చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఆదివారం ఎస్‌ఎస్‌ఎస్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సంగారెడ్డి జిల్లా గుమ్మడిదల మండలం అన్నారం గ్రామ సర్పంచ్ మాకం తిరుమలవాసు మాట్లాడుతూ ఈ గ్రామ పంచాయితీ పరిధిలో సర్వే నెంబరు 201లో 588 ఎకరాల భూమి ఉందని, ఇందులో 315 పట్టా భూమి ఉందని కాగా కొంత మంది ఫేక్ రిజిస్ట్రేషన్‌లు, డబుల్ రిజిస్ట్రేషన్‌లు, గిఫ్ట్ డిడిలకు పాల్పడ్డారని హైకోర్టులో కేసులు కూడా కొనసాగుతున్నాయని తెలిపారు. మరో 273 ఎకరాలకు సంబంధించిన భూమిలో కొన్ని ఎకరాలు ప్రభుత్వ అసైన్డ్ ల్యాండ్ ఉందని మరికొన్ని ఎకరాలు ఎక్స్‌సర్వీస్‌మెన్‌లకు, పేద రైతులకు, ట్రివియాడ్, డంపింగ్ యార్డ్‌లకు కేటాయించడం జరిగిదన్నారు.

117 మంది రైతులకు ఒక్కొక్క ఎకరం చొప్పున అసైండ్ ల్యాండ్ కేటాయించడం జరిగిదని, పాత పాస్‌బుక్‌లు ఉన్నా ధరణి అన్‌లైన్ ఎంట్రి కాకపోవడం వల్ల భూకబ్జాదారులకు అవకావం లభించింది. ఈ 588 ఎకరాల భూమిలోస్థానిక రెవిన్యూఅధికారులు, పంచాయితీ అధికారులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు కుమ్మకై లే అవుట్లు వేసి సొమ్ము చేసుకుంటున్నారని ఆరోపించారు. ఈ అక్రమాలను ఎదిరించినందుకు తనపై కక్షసాధింపు చర్యలకు, భేదిరింపులకు పాల్పడుతున్నారని, తనకు, కుటుంబానికి ప్రాణహాని ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. త్వరలో రాష్ట్ర మంత్రి కెటిఆర్‌కు వినతి పత్రాన్ని సమర్పిస్తామని చెప్పారు. కబ్జాకు పాల్పడుతున్న వారిపైన కఠినంగా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు.

# సంసార జీవితాన్ని త్యజించి.. సన్యాసం స్వీకరించి..

**ఘనంగా జైన కుటుంబం దీక్షా మహోత్సవ శోభాయాత్ర**



సంసార జీవితాన్ని కాదని సన్యాసం స్వీకరించిన జైన కుటుంబం

బేగంపేట, జనవరి 8, ప్రభాతవార్త : సంసార జీవితంలో లభ్యం కాని సంతృప్తి సన్యాసంలో ఉందని భావించిన ఓ జైన కుటుంభం భౌతికమైన బంధాలు అనుబంధాలు అన్ని వృధా అని భావించి కుటుంబంలోని నలుగురు సాధువులుగా మారి సన్యాసం స్వీకరించబోతున్నారు. దీక్షా మహోత్సవం తీసుకోబోతున్న సందర్భంగా ఆదివారం ఆ కుటుంబ సభ్యులకు బంధువులు,స్నేహితులు, జైనులు కలిసి ఘనంగా వీడ్కోలు సభను నిర్వహించారు. రాణిగంజ్‌లో హార్డ్వేర్ వ్యాపారం నిర్వహించే డి.వి.కాలనీకి చెందిన ప్రీతేష్ సంఘ్వీ(45), ఆయన భార్య రిపాల్ సంఘ్వీ(42), కుమారుడు తత్వీ సంఘీ(18), కుమార్తె పార్వీసంఘ్వీ(10)లు మార్చి9వ తేదీన అహమ్మదాబాద్‌లో సన్యాసం స్వీకరించబోతున్నారు. ఆ కుటుంబం సన్యాసం స్వీకరించబోతున్న సందర్భంగా ఆయన సన్నిహితులు, కుటుంబసభ్యులు అంతా కలిసి ఆదివారం జనరల్ బజార్‌లోని జైన్ మందిరం నుంచి రాణిగంజ్, మినిస్టర్‌రోడ్డు, డీ.వీ కాలనీ, పీజీ రోడ్డు మీదుగా హర్యానా భవన్ వరకు శోభాయాత్ర నిర్వహించారు. గుర్రపు బగ్గీలు, ఒంటెలు, రథాలపై చిన్నారులు కూర్చుని బ్యాండు మేళాలతో సందడిగా ఊరేగింపు నిర్వహించారు. సంఘ్వీ కుటుంబ సభ్యులు రథాలపై కూర్చుని తమ బట్టలు డబ్బు, కొన్ని వస్తువులు దారి వెంట చల్లుతూ సాగారు.అనంతరం హర్యానా భవన్ లో వారికి వీడ్కోలు సభను ఘనంగా నిర్వహించారు. పెద్ద సంఖ్యలో జైనులు కార్పొరేటర్ చీరె సుచిత్రా శ్రీకాంత్,బీజేపీ నాయకులు శ్రీకాంత్ ఈ శోభాయాత్రలో పాల్గొన్నారు. అలాగే జైనుల మత గురువులు పాల్గొని దీక్ష తీసుకునే వారిని ఆశీర్వదించారు.



జైన కుటుంబం దీక్షా మహోత్సవ శోభాయాత్ర

## కేసిఆర్ పథకాలు దేశంలోనే ఆదర్శంగా నిలిచాయి : మంత్రి తలసాని



మారేడ్‌పల్లిలో కళ్యాణ లక్ష్మీ చెక్కులను పంపిణీ చేస్తున్న మంత్రి తలసాని తదితరులు

అడ్డగుట్ట, జనవరి 8 ప్రభాతవార్త: తెలంగాణలో ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు దేశంలోనే ఆదర్శంగా నిలిచాయని రాష్ట్ర పశుసంవర్ధక, సినిమాటోగ్రాఫీ శాఖల మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ తెలిపారు. ఆదివారం మారేడ్‌పల్లిలోని తలసాని నివాసంలో సనత్ నగర్ నియోజకవర్గానికి చెందిన 46 మంది లబ్ధిదారులకు మంజూరైన కళ్యాణ లక్ష్మీ షాదీముబారక్ చెక్కులను తలసాని చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడితన తరువాత తెలంగాణలో కనీ,వినీ ఎరుగని రీతిలో అభివృద్ధి కార్యక్రమాలు జరగడంతో పాటు పేద ప్రజల సంక్షేమం కోసం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు వేగవంతంగా అమలు జరుగుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో కార్పోరేటర్లు కురుమ హేమలత, మహేశ్వరీ, మాజీ కార్పోరేటర్లు ఆకులరూప హరిక్రిష్ణ, అరుణ శ్రీనివాస్ గౌడ్, శేషుకుమారి పాల్గొన్నారు.

## కంటోన్మెంట్ అభివృద్ధికి నిరంతరం కృషి : ఎమ్మెల్యే సాయన్న



రసూల్‌పురాలో రోడ్డు పనులను ప్రారంభిస్తున్న కంటోన్మెంట్ ఎమ్మెల్యే సాయన్న తదితరులు

కంటోన్మెంట్, జనవరి 8 ప్రభాతవార్త: కంటోన్మెంట్ ప్రజలకు ఎల్లప్పుడు అందుబాటులో ఉంటూ నియోజకవర్గం అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తు న్నామని ఎమ్మెల్యే జి.సాయన్న తెలిపారు. ఆదివారం 2వ వార్డు రసూల్‌పురా 105 గల్లీలో రూ.17 లక్షల వ్యయంతో చేపట్టనున్న సీసీరోడ్డు నిర్మాణం పనులను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా సాయన్న మాట్లాడుతూ నియోజకవర్గంలో రోడ్లు, డ్రైనేజీ, మంచి నీరు వంటి సమస్యలు మెరుగుపర్చ డంతో పాటు కమ్యూనిటీ హాళ్లు, డబుల్‌బెడ్‌రూమ్ ఇండ్లు నిర్మించిన ఘనత తమకే దక్కిందన్నారు. ఈ కార్యక్రమంలో బోయిన్‌పల్లి మారె ్కట్ మాజీ చైర్మన్ టీ.ఎన్.శ్రీనివాస్, టిఆర్ఎస్ నాయకులు నివేదిత, దేవులపల్లి శ్రీను, నర్సింహ్మ,కుమార్ ముదిరాజ్, అంజనేయులు, సదానంద్ గౌడ్ పాల్గొన్నారు.

## ఎస్ఆర్ నాయక్‌నగర్‌లో మహిళలకు ముగ్గుల పోటీలు



విజేతలకు బహుమతులు అందజేస్తున్న మాజీ కార్పొరేటర్ సురేష్‌రెడ్డి

జీడిమెట్ల, జనవరి 8 ప్రభాతవార్త: కుత్బుల్లాపూర్ నియోజకవర్గం సుభాష్‌నగర్ డివిజన్ పరిధి ఎస్ఆర్ నాయక్‌నగర్ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన ముగ్గుల పోటీకి మాజీ కార్పొరేటర్ సురేష్‌రెడ్డి ముఖ్య అతిధిగా హాజరై పోటీలను ప్రారంభించారు. ఈ ముగ్గుల పోటీలో సుమారు 60మంది మహిళలు పాల్గొని వివిధ రకాల ముగ్గులు వేశారు. ఈ పోటీల్లో గెలుపొందిన మొదటి విజేత శిరీషకు రూ.3000 విలువగల డిన్నర్‌సెట్,ద్వితీయ విజేత జ్యోతికి రూ.2000విలువ గల హాట్‌బాక్స్,తృతీయ విజేత దేదీప్యకు రూ.1000విలువగల కిచెన్‌సెట్‌ను బహుమతులుగా అందజేశారు. ముగ్గుల పోటీల్లో పాల్గొన్న మహిళలందరికి కన్సోలేషన్ బహుమతులను మాజీ కార్పొరేటర్ సురేష్‌రెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ ప్రధాన కార్యదర్శి శివాజీ, అధ్యక్షుడు శ్రీనివాస్, బిఆర్ఎస్ కాలనీ అధ్యక్షుడు రాజగోపాల్‌రెడ్డి, కోశాధికారి అజయ్, మురళిధర్‌రెడ్డి, సత్యనారాయణ, వెంకటేశ్వర్లు, అమర్‌నాథ్‌రెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, నాగశిరోమణి, మహిళలు, స్థానికులు పాల్గొన్నారు.

## రాజకీయాలు సేవా దృక్పథంతో ఉండాలి



క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న శ్రీనివాస్ యాదవ్, పాండు యాదవ్, మహేష్‌యాదవ్ తదితరులు

హైదరాబాద్, జనవరి 8,ప్రభాతవార్త: వివిధ సామాజిక సేవా కార్యక్రమాలతో ముందుంటున్న యాదవ్స్ సేవా సంఘం 2023 నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం ఆదివారం ఘనంగా నిర్వహించింది. సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన ఈకార్యక్రమానికి మాజీ గ్రంథాలయ చైర్మన్ బిఆర్ఎస్ నాయకులు గడ్డం శ్రీనివాస్‌యాదవ్ ముఖ్యఅతిథిగా హాజరై ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ నాయకులుగా రాజకీయాలు చేయాలి గాని అవి సేవా దృక్పథంతో ఉండాలన్నారు. ప్రతివ్యక్తి తానుపుట్టిన కులం కోసం తాను సంపాదించిన దాంట్లో చేతనైనంత సాయం చేయాలన్నారు. అలాగే వెనకబడిన విద్యార్థులను ప్రోత్సహించాలన్నారు. తమతండ్రిపేరుపై ఏర్పాటు చేసిన ఫౌండేషన్ ద్వారా 580మంది పేద విద్యార్థులు ఉచిత విద్య అందిస్తున్నామన్నారు. అధ్యక్షుడు పాండు మాట్లాడుతూ మునుగోడు ఎన్నికల ముందు ప్రభుత్వం ఇస్తామన్న 1.50లక్షలను వెంటనే గొల్లకురుమల ఖాతాలో వేయాలన్నారు. అలాగే దొడ్డి కొమరయ్య సంస్మరణసభ అధికారికంగా నిర్వహించాలన్నారు. ఈకార్యక్రమంలో వ్యవస్థాపకులు అల్లాడి శరత్‌యాదవ్, సలహాదారు గంగాధర్, తోకల మహేష్‌యాదివ్, శివకుమార్, రాములు, శ్రీకాంత్, రాజ్యలక్ష్మీ, జయలక్ష్మీ, సునీత, అరుణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రగతినగర్‌లో ఉచిత వైద్యశిబిరం



ఉచిత వైద్యశిబిరంలో స్థానికులు

నిజాంపేట్, జనవరి 8 ప్రభాతవార్త: కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి ప్రగతినగర్ 2వ డివిజన్ ధ్యానహిత స్కూల్లో మమతా ఆసుపత్రి సహకారంతో ఉచిత వైద్య శిభిరాన్ని ఆదివారం డిప్యూటీ మేయర్ ధన్‌రాజ్‌యాదవ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా డిప్యూటీ మేయర్ మాట్లాడుతూ పేద ప్రజలు ఉచిత వైద్యశిభిరాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. అన్నివర్గాల ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు వైద్య శిభిరాలు దోహదపడుతాయన్నారు. ఈ కార్యక్రమంలో మమతా ఆసుపత్రి చీఫ్ బిజినెస్ ఆఫీసర్ ఆనంద్ బాబు, సీనియర్ మేనేజర్ ప్రమోద్‌కుమార్, బెంజిమిన్ పాల్, పవన్‌కుమార్, నాయకులు సాంబశివారెడ్డి, దాసరి చందు, స్థానికులు పాల్గొన్నారు.

## టీఆర్ఎస్ పార్టీలో చేరికలు



పార్టీలో చేరినవారితో ఎమ్మెల్యే కెపి వివేకానంద్

పేట్‌బషీరాబాద్, జనవరి 8 ప్రభాతవార్త: కుత్బుల్లాపూర్ నియోజకవర్గం జీడిమెట్ల డివిజన్ పరిధి టీఎన్ఆర్ గార్డెన్స్‌లో వివిధ ప్రాంతాలకు చెందిన బిజేపి,కాంగ్రెస్ నాయకులు బీఆర్ఎస్ ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై ఎమ్మెల్యే వివేకానంద్ సమక్షంలో సుమారు 150మంది పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పార్టీలో చేరినవారికి కండువాలు కప్పి ఆహ్వానించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎం కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ అభివృద్ధి పథంలో దూసుకెళ్తుందన్నారు. సీఎం కేసీఆర్ తెలంగాణను దేశంలోనే అగ్రగామిగా నిలిపారన్నారు. పార్టీలో చేరిన వారందరు నియోజకవర్గంలోని ప్రజలకు తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

చార్మినార్,జనవరి 8 ప్రభాతవార్త : విద్యుత్ మరమ్మతులు కారణంగా జన ప్రియ ఫీడర్ పరిధిలో సోమవారం ఉదయం 10 నుంచి 1 గంట వరకు,బిలాల్‌నగర్ ఫీడర్ పరిధిలో 10 నుంచి 12 గంటలు వరకు,జనప్రియ ఎబిసి ఫీడర్ పరిధిలో 2 నుంచి 5 గంటలు వరకు,రంనాస్‌పుర ఫీడర్ పరిధి లో సాయంత్రం 3 నుంచి 5 గంటలు వరకు విద్యుత్ సరఫరాను నిలిపివేయనున్నట్లు చార్మినార్ సిబిడి ఎడిఇ మహ్మద్ అఫ్జల్ తెలిపారు.కాగా గాజీ మిల్లత్ ఫీడర్ పరిధిలో సోమవారం ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 1 వరకు,పూల్‌బాగ్ ఫీడర్ పరిధిలో 12 నుంచి 2 గంటలు వరకు,జంగమ్మెట్ ఓహెచ్,జంగమ్మెట్ ఎబిసి ఫీడర్ల పరిధులలో మధ్యాహ్నం 3 నుంచి 5 గంటలు వరకు విద్యుత్ సరఫరాను నిలిపివేయనున్నట్లు ఫలక్‌నుమా సిబిడి ఎడిఇ మధుసూధన్‌రెడ్డి తెలియజేశారు.

# కవులకు నిరంతర అధ్యయనం ఎంతో అవసరం

### మల్కాజ్‌గిరి-మేడ్చల్ జిల్లా అదనపు కలెక్టర్ డా. ఏనుగు నరసింహారెడ్డి



సత్యవాక్కులు గ్రంథావిష్కరణ కావిస్తున్న నరసింహారెడ్డి, రాజారావు, సత్యవీణ, సీతలక్ష్మి

రవీంద్రభారతి, జనవరి 8 ప్రభాతవార్త : ఆధునిక కవిత్వం అనేక రూపాల్లో అనేక విధాలుగా రాస్తున్నారని, వీటిని ప్రక్రియలు అనకుండా ఫామ్స్ కవిత రూపాలనాలని, అన్ని ప్రక్రియల్లో రాయగలం అనుకోవడం కవులకు సరైంది కాదని, కవిత్వాన్ని రాసేవారు నిరంతరం అధ్యయనం ఎంతో అవసరమని ప్రముఖ కవి, మల్కాజ్‌గిరి-మేడ్చల్ జిల్లా అదనపు కలెక్టరు డా. ఏనుగు నరసింహారెడ్డి అన్నారు. తెలంగాణ భాషా సాంస్కృతికశాఖ సౌజన్యంతో దర్పణం సాహిత్య వేదిక ఆధ్వర్యంలో రవీంద్రభారతిలోని సమావేశ మందిరంలో సంస్థ అధ్యక్షుడు డా. రాజారావు సూర్యప్రకాష్ అధ్యక్షతన జరిగిన సభకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన డా. ఏనుగు నరసింహారెడ్డి హాజరైన ఇతర అతిథులు చీదెళ్ల సీతలక్ష్మి, ఎం.సంతోష్, హరికృష్ణ, రవికుమార్, చంద్రప్రకాష్ గుప్తా, మనోహర్‌రెడ్డి, వెంకటస్వామి, గోపాల్, రాజశ్రీ, బ్రహ్మానందం తదితరులతో కలిసి కవయిత్రి మొండ్రేటి సత్యవీణ ఆధునిక లఘు కవితా ప్రక్రియల్లో రచించిన సత్యవాక్కులు గ్రంథ ఆవిష్కరణ కావించి సత్యవీణ రానున్న రోజుల్లో మరిన్ని మంచి కవిత్వాన్ని అందించాలని, సత్య వాక్కులు గ్రంథం చాలా బాగుందని ప్రశంసించారు. డా. రాజారావు అధ్యక్షోపన్యాసంలో దర్పణం సాహిత్య వేదిక కొత్త కవులను ప్రోత్సహిస్తూ వారి కవితలను మెరుగుదిద్దుతూ ప్రచురణకు మార్గదర్శకంగా ఉంటుందని, అదే పరంపరలో నేడు సత్యవీణ రచించిన సత్యవాక్కులు గ్రంథావిష్కరణకు సహకరించామని పేర్కొన్నారు. అనంతరం కవి, రచయిత డా. దీపక్‌న్యాతి పుస్తక సమీక్ష కావించారు.

## కేంద్రం అవలంభిస్తున్న రైతు, కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలను విరమించుకోవాలి

### ఏఐకేఎంఎస్ ప్రధాన కార్యదర్శి విజ్జుకృష్ణ



రాష్ట్ర సదస్సునుద్దేసించి ప్రసంగిస్తున్న విజ్జుకృష్ణ

ధర్నాచౌక్, జనవరి 8, ప్రభాతవార్త: కేంద్ర ప్రభుత్వం అవలంభిస్తున్న రైతు, కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలను విరమించుకోవాలని ఏఐకేఎంఎస్ ప్రధాన కార్యదర్శి విజ్జుకృష్ణ డిమాండ్ చేశారు. ఆదివారం కేంద్ర బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న రైతు, కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఇందిరాపార్కు ధర్నాచౌక్‌లో సీఐటీయూ, రైతుసంఘం, వ్యవసాయ కార్మిక సంఘాల సంయుక్త ఆధ్వర్యంలో రాష్ట్ర సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు ముఖ్య అతిధిగా హాజరై విజ్జుకృష్ణ మాట్లాడుతూ మోడీ కార్పోరేట్ విధానాల వల్ల కార్మికులు, రైతులు, వ్యసాయ కార్మికుల ప్రయోజనాలు దెబ్బతింటున్నాయని ఆరోపించారు. బడా పారిశ్రామికవేత్తల ప్రయోజనాల కోసం కార్మిక చట్టాలను రద్దు చేసి, నాలుగు లేబర్ కోడ్‌లు తెచ్చి కార్మికులను కట్టు బానిసలుగా మార్చాలని చూస్తోందని ధ్వజమెత్తారు. రైతాంగ పోరాటంతో మూడు వ్యవసాయ చట్టాలను రద్దుచేస్తున్నట్లు ప్రకటించినప్పటికీ, దొడ్డిదారిలో వాటిని అమలు చేసేందుకు ప్రయత్నిస్తోందని మండిపడ్డారు. బీజేపీ ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా కార్మికులు, రైతులు, వ్యవసాయ కార్మికులు ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా ఏప్రిల్ 5న ఢిల్లీ మజ్దూర్ కిసాన్ సంఘర్ష్ ఆధ్వర్యంలో చేపట్టిన ర్యాలీని జయప్రదం చేయాలని కోరారు. ఈ రాష్ట్ర సదస్సుకు సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షులు చుక్కరాములు, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం అధ్యక్షులు జి.నాగయ్య, తెలంగాణ రైతు సంఘం అధ్యక్షులు పోతనేని సుదర్శన్ అధ్యక్షతన జరిగిన ఈ సదస్సులో ఏఐఏడబ్ల్యూయూ జాతీయ ప్రధాన కార్యదర్శి బి.వెంకట్, సీఐటీయూ జాతీయ ఉపాధ్యక్షులు ఎం.సాయిబాబా, సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్, తెలంగాణ రైతు సంఘం ప్రధాన కార్యదర్శి టి.సాగర్, నాయకులు ఆర్.వెంకట్రాములు, సారంపల్లి మల్లారెడ్డి, జూలకంటి రంగారెడ్డి, నంద్యాల నర్సింహారెడ్డి, ఎస్.రమ, పద్మ, రజిత తదితరులు పాల్గొన్నారు.

### గాయత్రినగర్‌లో ఓపెన్ జిమ్ ప్రారంభం

పేట్‌బషీరాబాద్, జనవరి 8 ప్రభాతవార్త: కుత్బుల్లాపూర్ నియోజకవర్గం జీడిమెట్ల డివిజన్ పరిధి గాయత్రినగర్ పార్కులో నూతనంగా ఏర్పాటు చేసిన ఓపెన్ జిమ్‌ను, హోమియో మెడికల్ క్యాంపును ఆదివారం ఎమ్మెల్యే కెపి వివేకానంద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన సేవలు అందించడమే తమ లక్ష్యంగా పని చేస్తున్నామన్నారు. మెడికల్ క్యాంపుకు సహకారం అందించిన డాక్టర్ కేర్ హోమియోపతి వారికి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు సుమీర్‌సింగ్, సంజీవరెడ్డి, సుభాష్, శ్రీదేవి, రాజు, బ్రిజేస్‌జా,రామకృష్ణ,శర్మ,వార్డు సభ్యులు సుధాకర్ గౌడ్, ఇందిరారెడ్డి, నాయకులు కుంట సిద్ధిరాములు, నరేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### సమాజానికి శాంతి,ప్రేమ అందించాలి : శ్రీగణేష్

కంటోన్మెంట్, జనవరి 8 ప్రభాతవార్త: నేటి సమాజానికి శాంతి, ప్రేమను, అందించాలనే గొప్ప సంకల్పం యేసు క్రీస్తుకు ఉందని కంటోన్మెంట్ నియోజకవర్గానికి చెందిన ప్రముఖ నాయకుడు ఎన్.శ్రీగణేష్ తెలిపారు. తిరుమలగిరి యూత్ అసోసియేషన్ నాయకుడు శ్రీకాంత్ బృందం ఆధ్వర్యంలో ఆదివారం 7వ వార్డు తిరుమలగిరిలో నిర్వహించిన క్రిస్మస్ క్రిబ్ కింగ్స్ ఫెస్టివెల్ ఉత్సవాల్లో పాల్గొని ఆయన ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.

## భారత రాష్ట్ర సమితి బలోపేతానికి నాయకులు, కార్యకకర్తలు అంకితభావంతో పనిచేయాలి

### డిప్యూటీ మేయర్‌శ్రీలత శోభన్‌రెడ్డి



బీఆర్ఎస్ జెండా ఆవిష్కరణలో పాల్గొన్న డిప్యూటీ మేయర్ శ్రీలతశోభన్‌రెడ్డి

తార్నాక, జనవరి 8 ప్రభాతవార్త: భారత రాష్ట్ర సమితీ బలోపేతానికి నాయకులు, కార్యకర్తలు అంకితభావంతో పనిచేయాలని నగర డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్‌రెడ్డి పేర్కొన్నారు. తార్నాక డివిజన్‌లో బీఆర్ఎస్ జెండా ఆవిష్కరణ కార్యక్రమాలను బీఆర్ఎస్ కార్మిక విభాగం అధ్యక్షులు శోభన్‌రెడ్డి ఆద్వర్యంలో తార్నాక డివిజన్‌లో ఘనంగా నిర్వహించి పార్టీ జెండాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం కేసీఆర్ ఆద్వర్యంలో బీఆర్ఎస్ దేశవ్యాప్తంగా ప్రజల్లోకి వెళ్ల బోతుందన్నారు. రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి దేశంలో కూడా జరుగాలంటే బీఆర్ఎస్ బలపడితేనే సాధ్యం అవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు నాగేశ్వర్‌రావుగౌడ్, బందెల స్వామి, వార్డు మెంబర్ యాదగిరి, గుండెల్లి మధు కర్, వంజరి వెంకటేష్, శివ, మధుబాబు, గౌరమ్మ, పలువురు పాల్గొన్నారు.

## ఆరోగ్యాన్ని మించిన ఆస్తి మరొకటి లేదు

### కార్పోరేటర్ మహాలక్ష్మిరామన్‌గౌడ్



హెల్త్ క్యాంప్‌లో మహాలక్ష్మీరామన్‌గౌడ్

హైదరాబాద్, జనవరి 8 ప్రభాతవార్త: ఆరోగ్యమే మహాభాగ్యమని, ఆరోగ్యాన్ని మించిన ఆస్తి మరోకటి లేదని హిమాయత్‌నగర్ డివిజన్ కార్పోరేటర్ జి.మహాలక్ష్మి రామన్‌గౌడ్ చెప్పారు. ప్రతి ఒక్కరు ఆరోగ్యం పట్ల ప్రత్యేకంగా శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. మనిషి ఆరోగ్యంగా ఉంటే ఏదైన సాధించుకోవచ్చునని, ఈ రంగుల ప్రపంచంలో గౌరవంగా జీవితాన్ని కొనసాగించుకోవచ్చునని చెప్పారు. ఆదివారం హిమాయత్ నగర్‌లో సత్యా కిడ్ని సెంటర్ ఏర్పాటు చేసిన హెల్త్ క్యాంప్‌లో ఆమె ముఖ్య అతిధిగా పాల్గొని ప్రసంగించారు. రోగుల పట్ల వైద్యులు మానవతా దృక్పథంతో సేవలు అందించాలని ఆమె డాక్టర్లకు, నర్సులకు విజ్ఞప్తి చేశారు. రోగులు డాక్టర్లును నమ్ముకుని ఆసుపత్రికి వస్తుంటారని వారి నమ్మకాన్ని వమ్ముచేయవద్దని విజ్ఞప్తి చేశారు. ఇలాంటి హెల్త్ క్యాంప్‌లు మరిన్ని నిర్వహించాలని, ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు శివరామ్, సత్యవతి, స్వప్న, ప్రమోద్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, మణి, రాఘవ, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులకు శంఖుస్థాపన



అభివృద్ధి పనులకు శంఖుస్థాపన చేసిన విఫ్ ఎస్.ఎం ప్రభాకర్‌రావు,ఇన్‌చార్జ్ సిహెచ్.ఆనంద్‌కుమార్‌గౌడ్‌లు

గన్‌ఫౌండ్రి, జనవరి 8 ప్రభాతవార్త: ప్రజా సమ్యసలను పరిష్కరించేందుకు గాను తన నిధులతో లక్షలాది రూపాయల వ్యయంతో అభివృద్ధి పనులను చేపట్టడం జరుగుతుందని ప్రభుత్వ విఫ్ ఎస్.ఎం.ప్రభాకర్‌రావు అన్నారు.ఆదివారం వీర్‌నగర్ లో నూతనంగా నిర్మాణం చేపడుతున్న కమ్యూనిటి హాల్ నిర్మాణా పనులకు నాంపల్లి నియోజకవర్గం బిఆర్ ఎస్ ఇన్‌చార్జ్ సిహెచ్.ఆనంద్‌కుమార్‌గౌడ్‌తో కలిసి కమ్యూనిటిహాల్ నిర్మాణ పనులకు ఆయన శంఖు స్థాపన చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి కెసిఆర్ అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నట్లు తెలిపారు.సిహెచ్,ఆనంద్‌కు మార్‌గౌడ్ మాట్లాడుతూ నియోజకవర్గంలోని అన్ని డివిజన్‌ల్లో ప్రభుత్వ సహకారంతో అనేక అభివృద్ధిపనులను చేపట్టినట్లు తెలిపారు.

### తెలంగాణ భజరంగ్‌సేనా ఉపాధ్యక్షులుగా ఎన్.ఆర్.లక్ష్మన్‌రావుగుప్త నియామకం



అఫ్జల్‌గంజ్,జనవరి 8ప్రభాతవార్త: సమాజంలో నిరుపేదలకు సేవ కార్యక్రమాలను నిర్వహిస్తూ ముందుకు సాగుతున్నట్లు నూతనంగా తెలంగాణ భజరంగసేనా ఉపాధ్యక్షులుగా నియమితులైన ఎన్.ఆర్‌లక్ష్మన్‌రావు గుప్త పేర్కొన్నారు.తెలంగాణ భజరంగ్‌సేనా ఉపాధ్యక్షులుగా నియమితులుగా ఎన్.ఆర్.లక్ష్మన్‌రావుగుప్తను రాష్ట్ర అధ్యక్షులు శివప్రసాద్ నియామక పత్రాన్ని అందచేశారు.అంతకు ముందు హన్‌మాన్‌చాలీ సా,పరాయణం చేశారు.ఈకార్యక్రమంలో భజరంగ్‌సేనా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## వివేకానంద సేవాసమితి ఆధ్వర్యంలో రామశతకం ఆవిష్కరణ



రామశతకం కావ్యావిష్కరిస్తున్న దృశ్యం

కెపిహెచ్‌బి కాలనీ, జనవరి 8, ప్రభాతవార్త : కూకట్‌పల్లిలోని భారత వికాసపరిషత్ ఛారిటబుల్ ట్రస్ట్, వివేకానంద సేవాసమితి ఆధ్వర్యంలో బివిపి సత్సంగ్ హాలులో వివేకానంద 160వ జయంతిని పురష్కరించుకుని ఆదివారం భువనవిజయం సాహిత్య రూపకం, హాస్యబ్రహ్మ డా.టి.శంకరనారాయణ రచించిన రామశతకం కావ్యావిష్కరణ జరిగాయి. తెలంగాణ అధికార భాషా సంఘం అధ్యక్షులు మంత్రి శ్రీదేవి ముఖ్య అతిథిగా, మాజీ శాసనమండలి సభ్యులు ఎం.రామచంద్రరావు ఆవిష్కర్తగా అశ్విని సుబ్బారావు అధ్యక్షులుగా మావుదూరి సూర్యనారాయణ మూర్తి సమీక్షకులుగా మరుమాముల దత్తాత్రేయశర్మ అంకితస్వీకర్తగా, సాధన నరసింహాచార్య సమన్వయ కర్తగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అందరూ తెలుగు భాషా సాహిత్యాలను పరిరక్షించడానికి, ధర్మయ పరిరక్షణకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. హాస్యావధాని అయిన శంకరనారాయణ సీరియస్‌గా ఉండే రామశతకాన్ని రచించడం అభినందనీయమని, అందరూ తప్పక చదవవలసిన పుస్తకం అని కొనియాడారు. కాలాలు మారుతున్నా విలువలు మారవని, ఆ విలువలను ఇటువంటి శతకాల ద్వారా అందరికీ అందించాలని కోరారు.

## ఏపిలోనూ బిఆర్ఎస్ తిరుగులేనిశక్తిగా ఎదుగుతుంది

### దళిత మహిళా మండలి గౌరవ సలహాదారు టి.రమణయ్య

హైదరాబాద్, జనవరి 8,ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్రంలో అద్భుతమైన పాలన అందిస్తున్న బిఆర్ఎస్ ప్రభుత్వం ఏపీలోనూ తిరుగులేని శక్తిగా ఎదుగుతుందని దళితమహిళా మండలి గౌరవ సహాదారు టి.రమణయ్య అన్నారు. ఇందిరానగర్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రాన్ని సిఎం కెసిఆర్ చాలా చక్కగా తీర్చిద్దారని ..ఏపీలోనూ పాలన అందించడానికి కృషి జరుగుతుందన్నారు. తెలంగాణలో దళితబంధు, రైతుబంధు, కళ్యాణలక్ష్మి, ఆసరా వంటి పథకాలు ప్రజలకు దగ్గరగా చేరువయ్యాయన్నారు. దళితులకు సంక్షేమం కోసం సిఎం కెసిఆర్ అహర్నిషలు కృషి చేస్తున్నారని ఆయన తెలిపారు. బిఆర్ఎస్ పార్టీని దేశవ్యాప్తంగా బలోపేతం చేయడం కోసం ఆయన చేస్తున్న కృషి దళితజాతి అండగడా ఉంటుందన్నారు.అలాగే ఆంధ్రప్రదేశ్‌లో బిఆర్ఎస్ పార్టీ బలోపేతానికి, సభ నిర్వహణకు ఏపి బిఆర్ఎస్ అద్యక్షులు తోట చంద్రశేఖర్ ,చింతల పార్థసారథి, రావలే కిశోర్‌బాబులు చర్యలు చేపడుతున్నారని పలువురు వైఎస్సార్‌సిపి నేతలు బిఆర్ఎస్ పార్టీని సపోర్టు చేస్తున్నారని ఇది మంచి పరిణామమని రమణయ్య పేర్కొన్నారు.

## జర్నలిస్టుల సంక్షేమానికి అన్నివిధాల కృషి చేస్తా : ఎమ్మెల్యే వివేకానంద

పేట్‌బషీరాబాద్,జనవరి 8 ప్రభాతవార్త: కుత్బుల్లాపూర్ నియోజకవర్గం టీఎస్‌యూటీఎఫ్ నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆదివారం ఎమ్మెల్యే కెపి వివేకానంద్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గం జర్నలిస్టుల సంక్షేమానికి అన్నివి ధాల కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి కుత్బుల్లాపూర్ అధ్యక్షుడు ముక్కర్ల లాలయ్య, టీఎస్‌యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు జయసింహారెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి రమేష్‌కుమార్, కుత్బుల్లాపూర్ మండల అధ్యక్షుడు పురుషోత్తం, మేడ్చల్ మండల అధ్యక్షుడు జనార్ధన్ శ్రీరాములు, రత్నం, కృపాకర్, తిరుపతి, సింహాచలం, హారేరామ్ తదితరులు పాల్గొన్నారు.

### పరుచూరిబ్రదర్స్‌కు 'ఎన్టీఆర్ విశిష్ట రచనా పురస్కారం

చిక్కడపల్లి, జనవరి 8 ప్రభాతవార్త: 'సాంస్కృతికబంధు' సారిపల్లి కొండలరావు సారథ్యంలో, యువకళావాహిని ఆధ్వర్యంలో విశ్వవిఖ్యాతనట సార్వభౌమ ఎన్టీ.రామారావు శతజయంతి ఉత్సవాల సందర్భంగా 'స్టార్‌రైటర్స్' పరుచూరిబ్రదర్స్ పరుచూరి వెంకటేశ్వరరావు, పరుచూరి గోపాలకృష్ణకు 'ఎన్టీఆర్ విశిష్ట రచనా పురస్కార ప్రదానం' కార్యక్రమాన్ని 11న నగరంలోన రవీంద్రభారతిలో నిర్వహించబోతున్నట్లు నిర్వాహక సంస్థ అధ్యక్షుడు, వ్యాఖ్యానవాచస్పతి లంకా లక్ష్మినారాయణ, ప్రధాన కార్యదర్శి జి.మల్లికార్జునరావు వివరించారు. డాక్టర్ అక్కినేని నాటకకళాపరిషత్ అధ్యక్షుడు సారిపల్లి కొండలరావు అధ్యక్షతన జరిగే ఈ ముఖ్యఅతిథిగా తెలంగాణ ప్రభుత్వ సలహాదారు డాక్టర్ కె.వి.రమణాచారి హాజరై సత్కరిస్తారని, కార్యక్రమంలో ఫిలింనగర్ కల్చరల్ సెంటర్ అధ్యక్షుడు జి.ఆదిశేషగిరిరావు, ప్రముఖ రాజకీయవేత్త, మాజీ మంత్రి దగ్గుబాటి వెంకటేశ్వరరావు, ప్రముఖ సినీ దర్శకులఉ బి.గోపాల్, రామరాజు ఫౌండేషన్ అధినేత డాక్టర్‌రామరాజు శ్రీనివాసరావు, ప్రముఖ సినీనటి శివపార్వతి, అంతర్జాతీయనటులు గుమ్మడి గోపాలకృష్ణ, ప్రగ్మా హాసిటల్స్ అధినేత డాక్టర్ వంశీ మోహన్, పద్యరత్న సమర్పకులు డాక్టర్‌వెనిగెళ్ళ రాంబాబు, ఎస్వీ.రామారావు తదితరులు పాల్గొంటారన్నారు. గాయనీ మణిశాస్త్రి నిర్వహణలో 'నందమూరి నాయికలు-నవరస గీత మాలికలు' పేరుతో గాయనీ గాయకులు డి.ఎ.మిత్ర, సురేఖామూర్తి, వినోద్‌బాబు గానం చేస్తారన్నారు.

## అపార్ట్‌మెంట్ వాసుల అభివృద్ధికి తనవంతు కృషి : ప్రభుత్వవిప్ గాంధీ

కెపిహెచ్‌బి కాలనీ, జనవరి 8, ప్రభాతవార్త : వివేకానందనగర్ డివిజన్ పరిధిలోని వివేకానంద నగర్ అపార్ట్‌మెంట్స్ అసోసియేషన్ కార్యాలయంలో అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన అదనపు గదులను ఆదివారం ప్రభుత్వవిప్ అరికెపూడి గాంధీ ముఖ్య అతిథిగా విచ్చేసి కార్పోరేటర్ మాధవరం రోజాదేవి రంగారావుతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వివేకానందనగర్ అపార్ట్‌మెంట్స్ అసోసియేషన్ వారి కార్యాలయంలో అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన అదనపు గదులను ప్రారంభించుకోవడం చాలా సంతోషకరమైన విషయమని అన్నారు. ఇవి గెస్ట్ రూములుగా వాడుకోవచ్చునని, కాలనీ వాసులకు ఎంతగానో ఉపయోగపడుతాయని, అన్ని హంగులతో సకల సౌకర్యాలతో గదులను నిర్మించడం చాలా అభినందించదగ్గ విషయమని అన్నారు. కాలనీ అభివృద్ధికి నావంతు సహాయ సహకారాలు అందిస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సంజీవరెడ్డి, జి.పెద్దభాస్కర్‌రావు, ఎన్.చంద్రకాంత్‌రావు, రాంచందర్, ఆపార్ట్‌మెంట్స్ అసోసియేషన్ సభ్యులు వాసుదేవరావు, వెంకట్‌రావు, శ్రీనివాసులు, చెన్నాలు, శంకర్‌రావులు పాల్గొన్నారు.

## అంచెలంచెలుగా అభివృద్ధి పనులు



పురానాపూల్‌లో అధికారులతో కలిసి సమస్యలను తెలుసుకుంటున్న కార్పొరేటర్ సున్నంరాజ్‌మోహన్

పురానాపూల్, జనవరి 8 ప్రభాతవార్త: కుల, మతాలకు అతీతకంగా డివిజన్ పరిధిలోని అంచెలంచెలుగా అభివృద్ధి పనులను చేపడుతున్నట్లు పురానాపూల్ డివిజన్ మజ్లీస్ కార్పొరేటర్ సున్నం రాజ్‌మోహన్ తెలిపారు.జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ అధికారులు,స్థానిక ప్రజలతో కలిసి చిన్నబజార్,గొల్లడికిడి,ఎస్.వి.నగర్, పార్థివాడ,శివనగర్‌తదితర బస్తీలతోపాటు ప్రధాన రహదారులపై గుంతల మయంగా మారిన రహదారులపై నూతన రోడ్లను వేయాలని కోరారు. త్వరంలోనే బిటి రోడ్లు వేయనున్నట్లు ఇంజనీరింగ్ అధికారులు కార్పొరేటర్ సున్నం రాజ్‌మోహన్‌కు తెలిపారు. ఈకార్యక్రమంలో స్థానిక నాయకులు మజ్లీస్,శ్రీనివాస్ గౌడ్,శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అయ్యప్పస్వామి పడిపూజ



అయ్యప్పస్వామి పడిపూజలో పాల్గొన్న డా.ఎన్.గౌతంరావు

హైదరాబాద్, జనవరి 8 ప్రభాతవార్త: బర్కత్‌పురలోని తుల్జాభవన్‌లో ప్రవీణ్‌గురుస్వామి ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన అయ్యప్పస్వామి పడిపూజా కార్యక్రమంలో బిజెపి హైదరాబాద్ సెంట్రల్ జిల్లా అధ్యక్షుడు డా.ఎన్. గౌతంరావు పాల్గొని పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంతో శక్తి, మహిమ ఉన్నటువంటి అయ్యప్పస్వామి పడిపూజలో పాల్గొనడం అదృష్టంగా భావిస్తున్నానని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోశాధికారి సూర్యప్రకాశ్‌సింగ్, ఓబిసి మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి కేశబోయిన శ్రీధర్, యువమోర్చా ప్రధాన కార్యదర్శి ప్రవీణ్‌కుమార్, స్వామి పాల్గొన్నారు.

## నందిహిల్స్‌లో సంక్రాంతి ముగ్గుల పోటీలు



ముగ్గుల పోటీల్లో పాల్గొన్న మహిళలు

సరూర్‌నగర్, జనవరి 8 ప్రభాతవార్త: మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లోని 9వ డివిజన్ నందిహిల్స్‌లో స్థానిక మహిళా కమిటీ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా కాలనీల మహిళలు ఉత్సాహంగా పాల్గొని ముగ్గులు వేశారు. ఈ పోటీల్లో మొదటి బహుమతిని విశ్వజ, రెండవ బహుమతిని మీనాకుమారి, మూడవ బహుమతిని సంధ్యారాణి, ప్రోత్సాహక బహుమతులను లత, సింధు ప్రియా, పుష్పలు సాధించారు. అయితే పోటీల్లో పాల్గొన్న ప్రతి ఒక్కరికి నిర్వాహకులు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో మహిళా కమిటీ ప్రతినిధులు, స్థానిక సంక్షేమ సంఘం నాయకులు పాల్గొన్నారు.

## సంక్షేమ సంఘం అధ్యక్షునిగా నామినేషన్



రాణాప్రతాప్ నగర్ సంక్షేమ సంఘం అధ్యక్షుని పోటీలో నామినేషన్‌ను దాఖలు చేస్తున్న శివకుమార్

యూసుఫ్‌గూడ, జనవరి 8, ప్రభాతవార్త : ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి జరిగే సంక్షేమ సంఘం ఎన్నికల్లో భాగంగా రాణా ప్రతాప్‌నగర్ సంక్షేమ సంఘం ఎన్నికలు ఈనెల 22న జరుగనున్నాయి. ఇందుకు గాను ఆదివారం బస్తీలో నామినేషన్ దాఖలు చేశారు. బస్తీ అధ్యక్షుని పోటీలో ఎస్ శివకుమార్, నామినేషన్ పత్రాన్ని మద్దతు దారులతో కలిసి ఎన్నికల అధికారులకు అందజేశారు. ఈనెల 22వతేదీన ఉదయం 8గంటల నుంచి మధ్యాహ్నం 3గంటల వరకు ఎన్నికలు నిర్వహిస్తామని ఎన్నికల ఫలితాలు ప్రకటించనున్నారు. ఎన్నికల అధికారులుగా రవిందర్, లింగం, ఎండి బాబా, శంకర్, సాయిలు వ్యవహరిస్తున్నారు.

## హోంమంత్రిని కలిసిన బిఆర్ఎస్ నాయకులు



హోంశాఖ మంత్రి మహమూద్ అలీని కలిసినచార్మినార్ నియోజకవర్గం బిఆర్ఎస్ ఇంఛార్జి మహ్మద్ సలావుద్దీన్ లోధీ

చార్మినార్,జనవరి 8 ప్రభాతవార్త : రాష్ట్ర హోంశాఖ మంత్రి మహమూద్ అలీని ఆదివారం చార్మినార్ నియోజకవర్గం బిఆర్ఎస్ ఇంఛార్జి మహ్మద్ సలావుద్దీన్ లోధీతో పాటు పలువురు నాయకులు కలిశారు.ఈ సందర్భంగా మహ్మద్ సలావుద్దీన్ లోధీ మాట్లాడుతూ మహారాష్ట్రంలోని ఆల్ ఇండియా అంజుమన్ లోహార్ జమాత్ (జైపూర్)తో పాటు పలు వర్గాలకు చెందిన ప్రజలు బిఆర్ఎస్‌లో చేరిన వివరాలను హోంశాఖ మంత్రికి తెలియ జేశానని తెలిపారు.పలువురు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## కామ్రేడ్ భీమిరెడ్డి నర్సింహారెడ్డి శత జయంతి ఉత్సవాలను విజయవంతం చేయాలి

సరూర్‌నగర్, జనవరి 8 ప్రభాతవార్త: తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట దళపతి కామ్రేడ్ బిఎన్‌రెడ్డి (భీమిరెడ్డి నర్సింహారెడ్డి) శత జయంతి ఉత్సవాలను విజయవంతం చేయాలని మార్క్సిస్ట్ కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ ఇండియా-యునైటెడ్ (ఎంసిపిఐ-యు) రంగారెడ్డి జిల్లా కార్యదర్శి బొద్రమోని పురుషోత్తం పిలుపునిచ్చారు. ఈ నెల 9వ తేదీన నగరంలోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో కామ్రేడ్ బిఎన్‌రెడ్డి శత జయంతి ఉత్సవాలను నిర్వహిస్తున్న నేపథ్యంలో బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లోని కుర్మల్‌గూడలోనున్న రంగారెడ్డి జిల్లా ఎంసిపిఐయు కార్యాలయం వద్ద వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పురుషోత్తం మాట్లాడుతూ అమర జీవి కామ్రేడ్ భీమిడిరెడ్డి నర్సింహారెడ్డి జీవితం త్యాగాలకు నిలువుటద్దంగా నిలుస్తుందని తెలిపారు. ఆయన ఆశయ సాధనే నేటి వామపక్షాల, ప్రజా సంఘాలకు ఆశయ సాధన కావాలని పురుషోత్తం పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రావుల ఝాన్సీ, బి.సుజాత, మొలుగు అరుణ, ఎం.జగదాంబ, స్వరూప. నాగేంద్రమ్మ, బి.భాను ప్రసాద్, ఎం.జగన్‌లతో పాటు పలువురు పాల్గొన్నారు.

## వృద్ధ తల్లితండ్రులను నిర్లక్ష్యం చేస్తే పుట్టగతులుండవు



వృద్ధ మహిళలకు ఉచితంగా నిత్యావసరాలను పంపిణి చేస్తున్న డాక్టర్ టి.కె.సుబ్బలక్ష్మి

సైఫాబాద్, జనవరి 8 ప్రభాతవార్త: నిరుపేద వృద్ధమహిళలను సమాజంలో ప్రతి ఒక్కరూ అదుకుని అదరించాలని చిన్న చూపు చూడరాదని ప్రభుత్వ జూనియర్ కళాశాల (నంద్యాల) విశ్రాంత ప్రిన్సిపల్ డాక్టర్ టి.కె.సుబ్బలక్ష్మి విజ్ఞప్తి చేశారు. నవమాసాలు మోసి కని పెంచి విద్యా బుద్ధులు నేర్పించి ప్రయోజకులను చేసిన తరువాత వృద్ధ మహిళలను కొంత మంది నేటి సమాజంలో పట్టించుకోవడంలో లేదని ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో వారు ఆనేక ఇబ్బందులకు గురువుతున్నారని, ఇది మహాపాపమని ఆమె హెచ్చరించారు. మకర సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకుని శ్రీకర సత్య సేవా సహకార సమాఖ్య ఆధ్వర్యంలో ఆదివారం నాడిక్కడ వృద్ధ మహిళలకు నిత్యావసరాలను పంపిణి చేసిన సందర్భంగా ఆమె ప్రసంగించారు. పిల్లలకు చిన్న తనం నుంచే చదువుతోపాటు గౌరవ మర్యాదలు, ప్రేమానురాగాలు, అప్యాయతలు, దేశభక్తి, సంస్కారం, సాంప్రదాయాలు నేర్పించాలని ఆమె సూచించారు. వృద్ధ తల్లిదండ్రులను నిర్లక్ష్యం చేసినవారు ఎప్పటికి అభివృద్ధిలోకి రాలేరని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సమాఖ్య వ్యవస్థాపక అధ్యక్షుడు, హైకోర్టు న్యాయవాది నూతి శ్రీకర్‌శర్మ, సభ్యుడు మనిగండ్ల శ్రీనివాస్‌గుప్తా, దేవసేనమ్మ తదితరులు పాల్గొన్నారు.

## సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవాలకు ఆహ్వానం



డా.కె.లక్ష్మణ్‌కు ఆహ్వాన పత్రికను అందజేస్తున్న సభ్యులు

సంజీవరెడ్డి నగర్, జనవరి 8, ప్రభాతవార్త : సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ జన్మ స్థలం సేవాగౌడ్‌లో ఫిబ్రవరి 15వ తేదీన జరగబోయే సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ 284వ జయంతి ఉత్సవాలకు హాజరుకావాలని బిజెపి ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షులు, బిజెపి ఎన్నికల బోర్డు సభ్యులు, పార్లమెంటరీ బోర్డ్ సభ్యులు, ఎంపి రాజ్యసభ సభ్యులు డా.కె.లక్ష్మణ్‌ను ఆదివారం సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ ఛారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు కొర్ర జగన్నాథ రావు ఇతర సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ఐపిఎస్ రిటైర్డ్ డీజీపి, బిజెపి సీనియర్ నాయకులు టి.కృష్ణప్రసాద్, బిజెపి గిరిజన మోర్చా రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి పి.చరణ్‌సింగ్, రిటైర్డ్ సూపరిండెంట్ ఆఫ్ పోలీస్ రవీందర్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## సగర మహిళా సంఘం ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు



విజేతలకు బహుమతులను అందజేస్తున్న కార్పోరేటర్ రోజాదేవి

కెపిహెచ్‌బి కాలనీ, జనవరి 8, ప్రభాతవార్త : కూకట్‌పల్లి సర్కిల్ పరిధిలోని జగద్గిరిగుట్ట సగర మహిళ సంఘం ఆధ్వర్యంలో సంక్రాంతి పండుగ సందర్భంగా నిర్వహించిన ముగ్గుల పోటీ కార్యక్రమాన్ని వివేకానందనగర్ డివిజన్ కార్పోరేటర్ మాధవరం రోజాదేది రంగారావు ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా రోజాదేవి మాట్లాడుతూ సగర మహిళల అభ్యున్నతి కోసం తనవంతు సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు. సాంప్రదాయాలకు అద్దంపడుతూ ఆధునిక యుగంలో కూడా మహిళలు పోటీపడి ముగ్గులు వేయడం అభినందనీయమని అన్నారు. సగర మహిళలు ఇటువంటి కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమని, సామాజిక సేవా కార్యక్రమాల పట్ల దృష్టి సారించాలని తెలిపారు. అనంతరం డివిజన్ అధ్యక్షులు జి.సంజీవరెడ్డి మాట్లాడుతూ సగర కలస్తుల కోసం నిరంతరం అందుబాటులో ఉంటూ తనవంతు సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు. ఈ సందర్భంగా రోజాదేవి మొదటి, ద్వితీయ, తృతీయ విజేతలు అయిన ఎం.నిఖితసాగర్, బి.రాధిక, ఏ.మీనాతో పాటు నలుగురు కన్సోలేషన్ విజేతలయిన హైమావతి, అభిజ్ఞ, లావణ్య, శ్రీలతలను ప్రకటించారు. ఈ కార్యక్రమంలో సగర మహిళా సంఘం అధ్యక్షురాలు ఏ.తిరుపతమ్మసాగర్, ప్రధాన కార్యదర్శి ఆర్.డి. శాంతా సాగర్, కోశాధికారి హేమలత, రాష్ట్ర మహిళ నాయకులు గౌని కుసుమసాగర్, పి.అలివేలు సాగర్, జ్యోతిసాగర్, సగర సంఘం అధ్యక్షులు ఆర్కే దయాసాగర్, ప్రధాన కార్యదర్శి కాస్కానీ శ్రీనివాస్‌సాగర్, రాష్ట్ర నాయకులు కెపి రామసాగర్, కెపిరాములుసాగర్, వెంకటస్వామిసాగర్, కొండయ్యసాగర్, రామకృష్ణసాగర్ తదితరులు పాల్గొన్నారు.

## బిజెపిబలోపేతానికి మహిళలు కృషి చేయాలి

### బిజెపి నేత వడ్డేపల్లి



రాజేశ్వరరావును శాలువాతో సన్మానిస్తున్న మహిళలు

కెపిహెచ్‌బి కాలనీ, జనవరి 8, ప్రభాతవార్త : బిజెపి బలోపేతానికి మహిళా కార్యకర్తలు తీవ్రంగా కృషి చేయాలని కూకట్‌పల్లి బిజెపి నాయకులు తిరుమల తిరుపతి దేవస్థానం ట్రస్ట్ బోర్డు అడ్వైజరీ కమిటీ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు సూచించారు. ఆదివారం కెపిహెచ్‌బి డివిజన్‌లోని కెపిహెచ్‌బి కాలనీలో నిర్వహించిన ముగ్గుల పోటీ కార్యక్రమంలో వడ్డేపల్లి రాజేశ్వరరావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూక ట్‌పల్లి నియోజకవర్గంలో బిజెపి బలోపేతానికి మహిళా కార్యకర్తలు తీవ్రంగా కృషి చేయాలని సూచించారు. ముగ్గుల పోటీ తదనంతరం విజేతలకు రాజేశ్వరరావు బహుమతులను ప్రధానం చేశారు. ఈ సందర్భంగా బిజెపి డివిజన్ అధ్యక్షులు గంధం రాజు సెక్రటరీ వరలక్ష్మి, వెంకటేశ్వర రావులు రాజేశ్వరరావును శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా మోర్చా నాయకులు, డివిజన్ మహిళా మోర్చా నాయకులు పాల్గొన్నారు.

## పెరిగిన ఇంటి, నీటి పన్నులను తగ్గించాలి

### డిసిసి అధ్యక్షుడు చల్లా నర్సింహారెడ్డి



ప్రజల సమస్యలు తెలుసుకుంటున్న డిసిసి అధ్యక్షుడు చల్లా నర్సింహారెడ్డి

సరూర్‌నగర్, జనవరి 8 ప్రభాతవార్త: మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లో పెరిగిన ఇంటి, నీటి పన్నులను తగ్గించాలని రంగారెడ్డి డిసిసి అధ్యక్షుడు చల్లా నర్సింహారెడ్డి డిమాండ్ చేశారు. గడప గడపకు కాంగ్రెస్ కార్యక్రమంలో భాగంగా ఆయన కార్పొరేషన్‌లోని వెంకటగిరి, రాఘవేంద్ర కాలనీల్లో పర్యటించారు. ఈ సందర్భంగా స్థానికుల సమస్యలు తెలుసుకున్న ఆయన స్పందిస్తూ కార్పొరేషన్‌లో పెంచిన ఇంటి, నీటి పన్నుల కారణంగా ప్రజలు ఆర్థిక భారానికి లోనవుతున్నారని తెలిపారు. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ వారికి అండగా ఉండి పన్నులు తగ్గించే వరకు పోరాటం చేస్తుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కాలనీ నాయకులు చంద్రశేఖర్‌రెడ్డి, వెంకటరాంరెడ్డి, వెంకట్‌రెడ్డి, రవీందర్‌రెడ్డి, అశోక్, మనోహర్, కార్పొరేటర్ సిద్దాల మౌనిక శ్రీశైలం, పార్టీ నాయకులు కీసర యాదిరెడ్డి, గంగమ్మ, లలితమ్మ, ఉమ, ఆనంద్‌రెడ్డి, లక్ష్మమ్మ, ఆల శ్రీనివాస్‌రెడ్డి, మల్లేష్, సుభాష్‌రెడ్డి, ఐతరాజు భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## రాజకీయ లబ్ది కోసం కంటోన్మెంట్ విలీన ప్రక్రియను తప్పుదోవపట్టిస్తున్నారు



విలేకర్ల సమావేశంలో వికాస్ మంచ్ ప్రతినిధులు గడ్డం ఏబేలు,సంకి రవిందర్ తదితరులు

కంటోన్మెంట్,జనవరి 8 ప్రభాతవార్త: రాజకీయ లబ్ది కోసమే కంటోన్మెంట్ విలీన ప్రక్రియపై ప్రజలు తప్పుదోవ పట్టిస్తున్నారని కంటోన్మెంట్ వికాస్ మంచ్ అధ్యక్షులు గడ్డం ఏబేలు,ప్రధాన కార్యదర్శి సంకి రవిందర్‌లు తెలిపారు. ఆదివారం మహేంద్రహిల్స్ లోని సి.వి.ఎం.కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడుతూ కంటోన్మెంట్ నామినేటెడ్ పదవిని కపాడుకునేందుకు బోర్డు సభ్యుడు రామక్రిష్ణ మాట్లాడుతున్నాడన్నారు. నామినేటెడ్ పదవిలో ఉన్న బోర్డు ప్రజా సమస్యలు పట్టించుకోవాల్సింది పోయి బిజెపి ప్రచారం చేసుకుంటున్నారన్నారు. బోర్డులో ఆయనకు కేటాయించిన కార్యాలయం ప్రజా సమస్యలు, వాటి పరిష్కారం కోసం చేయాల్సి ఉండగా రాజకీయ పార్టీ కార్యకలాపాలు నిర్వహించడం సరైంది కాదన్నారు. కంటోన్మెంట్‌ను జిహెచ్‌ఎంసిలో విలీనం పై కేంద్ర ప్రభుత్వం ఐలెవల్ వేస్తే దానికి సహకరించాల్సిన బాధ్యత బోర్డు సభ్యునిపై ఉందన్నారు. ఈ ప్రక్రియను తప్పుదోవపట్టించడం సరైందికాదన్నారు. వికాస్ మంచ్ ప్రతినిధులు అంబాల శ్రీనివాస్, ప్రభుగుప్త, మహ్మద్ ఫసీ, దామోదర్ పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాలకు ఆకర్షితులై బీఆర్ఎస్‌లోకి చేరికలు

### ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే భేతిసుభాస్ రెడ్డి, శాయిజన్ శేఖర్

తార్నాక, జనవరి 8 ప్రభాతవార్త: సీఎం కేసీఆర్ రాష్ట్రంలో చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై ఇతర పార్టీల నేతలు బీఆర్ఎస్‌లోకి చేరుతున్నారని ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి పేర్కొన్నారు. బీఆర్ఎస్ సీనియర్ నాయకులు సాయిజన్ శేఖర్, మేకల ముత్యం రెడ్డి ఆద్వర్యంలో నాచారం డివిజన్ నుంచి బిజేపీ, బీఎస్పీ పార్టీల నుంచి పలువురు మహిళలు, యువత సుమారు 200 మంది బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వారికి శాలువాకప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. అన్ని వర్గాల ప్రజల సంక్షేమానికి సీఎం కేసీఆర్ కృషి చేస్తున్నారని బేతిసుభాష్‌రెడ్డి పేర్కొన్నారు. బీఆర్ఎస్‌లో చేరిన వారిలో సంజీవ, శ్రీధర్, సుజాత, ఆదిలక్ష్మి తో పాటు పలువురు ఉన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## తెలంగాణ తహాశీల్దార్ అసోసియేషన్ నూతన కార్యవర్గం

చార్మినార్, జనవరి 8 ప్రభాతవార్త : తెలంగాణ తహాశీల్దార్స్ అసోసియేషన్ (టీజీటీఏ) నూతన కార్యవర్గాన్ని హైదరాబాద్‌లో ఆదివారం జరిగిన రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.టీజీటీఏ నూతన అధ్యక్షులుగా ఎస్.రాములు,ప్రధాన కార్యదర్శిగా రమేష్ పాక, సెక్రటరీ జనరల్‌గా ఎస్‌పిఆర్ మల్లేష్ కుమార్,సెంట్రల్ యూనియన్ అసోసియేట్ ప్రెశిడెంట్‌గా ఎం.శ్రీనివాస్ శంకర్‌రావు, కోశాధికారిగా దోవ శ్రీనివాస్ కుమార్‌లు ఎన్నికయ్యారు. చార్మినార్ రెవెన్యూ మండలం తహాసీల్దార్‌గా విధులు నిర్వహిస్తున్న ఎస్‌పిఆర్ మల్లేష్ కుమార్ ప్రధాన కార్యదర్శి నుంచి సెక్రటరీ జనరల్‌గా పదోన్నతి పొందారు. సెంట్రల్ కమిటీలో 5 ఉపాధ్యక్షులు,15 మంది కార్యదర్శులు, దీంతో పాటు రాష్ట్రంలోని అన్ని జిల్లాల కమిటీలను కూడ ఎన్నుకోవటం జరిగిందని అసోసియేషన్ నూతన సెక్రటరీ జనరల్ మల్లేష్ కుమార్ తెలియజేశారు.కొత్తగా ఎన్నుకోబడిన కార్యవర్గం రెండు సంవత్సరాలు పాటు కొనసాగుతుంది.కాగా ఈ సమావేశంలో భవిష్యత్తు కార్యాచరణపై నూతన కార్యవర్గం చర్చించింది.రాష్ట్రంలోని రెవెన్యూ శాఖలో పదోన్నతులు చేపట్టాలని,నాయబ్ తహాశీల్దార్లను తహాశీల్దార్లుగా,తహాశీల్దార్లను డిప్యూటీ కలెక్టర్లుగా పదోన్నతులు కల్పించాలని,ధరణిని సరళీకృతం చేసి రైతులకు సంబంధించిన అన్ని రకాల సమస్యలను ఆర్డీఓ లేదా తహాశీల్దార్ స్థాయిలోనే పరిష్కారం చేసే విధంగా అవకాశం కల్పించాలని,జనాభా ప్రాతిపదికన క్యాడర్ సంఖ్యను పెంచి రెవెన్యూ శాఖను బలోపేతం చేసేలా చర్యలు చేపట్టాలని,కొత్తగా ఏర్పాటు చేసిన మండలాలలో మౌలిక వసతులు కల్పించాలని తదితర అంశాలపై సమావేశంలో చర్చించారు.

## రైలుఢీకొని గుర్తు తెలియని వ్యక్తి మృతి



నాంపల్లి, జనవరి 8 ప్రభాతవార్త : నాంపల్లి జీఆర్‌పి పరిది లోని ఫతేనగర్ రైల్వేస్టేషన్ వద్ద రైలుపట్టాలు దాటుతుండగా గుర్తుతెలియని రైలు ఢీకొని ఒక గుర్తుతెలియని వ్యక్తి మృతిచెందిన దుర్ఘటన చోటుచేసుకుంది. నాంపల్లి జీఆర్‌పి హెడ్‌కానిస్టేబుల్ ఎస్.భాగ్యరాజ్ తెలిపిన వివరాల్లోకి వెళితే.. ఫతేనగర్ రైల్వేస్టేషన్ సమీపంలో కిలోమీటరు నంబరు 177/5-7 అప్‌లైన్ వద్ద ఒక గుర్తుతెలియని వ్యక్తి వేగంగా వస్తున్న గుర్తుతెలియని రైలును గమనించకుండా పట్టాలుదాటుతుండగా ప్రమాదవశాత్తు రైలుఢీకొని తీవ్రగాయాలతో ఉన్న వ్యక్తిని 108 అబులెన్స్‌లో ప్రభుత్వ ఉస్మానియా ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ ఆదివారం మృతిచెందాడు. మృతుడు ఎత్తు 5.7 అడుగులు, కోలముఖం, నల్లజుట్టు, వయస్సు 45 సంవత్సరాలు. మృతుడు నీలంరంగు జీన్స్‌ప్యాంట్, లేత బిస్కెట్‌రంగు బెల్ట్ ధరించి ఉన్నారు. మృతుడిని ఆస్పత్రిలోని మార్చురీలో భద్రపరిచినట్లు, సంబంధీకులు పూర్తి వివరాలకు జీఆర్‌పి నాంపల్లి రైల్వేస్టేషన్ ఫోన్ నంబరు 0404-23202238 లేదా హెడ్‌కానిస్టేబుల్ ఎస్.భాగ్యరాజ్ మొబైల్ నంబరు 9989872799లో కానీ సంప్రదించవచ్చునని తెలిపారు.

## నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

చార్మినార్,జనవరి 8 ప్రభాతవార్త : విద్యుత్ మరమ్మతులు కారణంగా జన ప్రియ ఫీడర్ పరిధిలో సోమవారం ఉదయం 10 నుంచి 1 గంట వరకు,బిలాల్‌నగర్ ఫీడర్ పరిధిలో 10 నుంచి 12 గంటలు వరకు,జనప్రియ ఎబిసి ఫీడర్ పరిధిలో 2 నుంచి 5 గంటలు వరకు,రంనాస్‌పుర ఫీడర్ పరిధిలో సాయంత్రం 3 నుంచి 5 గంటలు వరకు విద్యుత్ సరఫరాను నిలిపివేయనున్నట్లు చార్మినార్ సిబిడి ఎడిఇ మహ్మద్ అఫ్జల్ తెలిపారు.కాగా గాజీ మిల్లత్ ఫీడర్ పరిధిలో సోమవారం ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 1 వరకు,పూల్ బాగ్ ఫీడర్ పరిధిలో 12 నుంచి 2 గంటలు వరకు,జంగమ్మెట్ ఓహెచ్,జంగమ్మెట్ ఎబిసి ఫీడర్ల పరిధులలో మధ్యాహ్నం 3 నుంచి 5 గంటలు వరకు విద్యుత్ సరఫరాను నిలిపివేయనున్నట్లు ఫలక్‌నుమా సిబిడి ఎడిఇ మధుసూధన్‌రెడ్డి తెలియజేశారు.

## మతం పేరిట నేడు సమాజాన్ని విడగొట్టే పరిస్థితులు కల్పిస్తున్నారు



సురేశ్ ఆత్మారాం మహారాజ్ రామదాసికి 'హైందవ ధర్మ సేవారత్న' బిరుదును ప్రదానంచేస్తున్న సిరికొండ మధుసూదనాచారి, మంత్రి శ్రీదేవి, అయాచితం శ్రీధర్, కళావిఎస్.జనార్దనమూర్తి

చిక్కడపల్లి, జనవరి 8 ప్రభాతవార్త: మతం పేరిట నేడు సమాజాన్ని విడగొట్టే పరిస్థితులు కల్పిస్తున్నారని హైందవ ధర్మం సహనశీలి నేర్పుతుందని, మనష్యులను కలుపుతుందని ప్రముఖులు పేర్కొన్నారు. ఆదివారం రాత్రి చిక్కడపల్లి శ్రీ త్యాగరాయ గానసభలో యెడవల్లి శ్రీరామ మఠం పీఠాధిపతి వంశజులు, సంజీవని హనుమదాశ్రమం వ్యవస్థాపకులు, చిలుకూరు శివాలయం ప్రధాన అర్చకులు సురేశ్ ఆత్మారాం మహారాజ్ రామదాసికి 'హైందవ ధర్మ సేవారత్న' బిరుదు ప్రదానోత్సవ కార్యక్రమంలో గానసభ నిర్వహణలో అధ్యక్షుడు కళావిఎస్.జనార్దనమూర్తి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా జరిగిన సభా కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన తెలంగాణ శాస నసభ పూర్వ సభాపతి, ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనాచారి పురస్కారాన్ని అందించి ప్రసంగించారు. హిందూధర్మంలోని జీవన విధానం యుగయుగాలుగా జీవనదిలా ప్రవహిస్తూనే ఉంటుందని, పరిరక్షించబ డుతూ నే ఉంటుందన్నారు. మానవజాతి జీవితమంతా సృష్టిం చబడిన సంపద, సృష్టించబడుతున్న సంపద, సృష్టించబడనున్న సంపద, సృష్టిలోని సంపద చుట్టే తిరుగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. సంపద అనే విషవలయంలో చిక్కిన మనిషి సేవాగుణానికి పరోపకారా నికి దూరమవుతున్నాడన్నారు. ఇందులో భాగంగానే దేశాన్ని కరోనా విలయతాండవ చేసిన సందర్భంలో ఇటువంటి మానవతామూర్తులు సేవ చేయడం జరిగిందన్నారు. తెలంగాణ గ్రంథాలయ పరిషత్ చైర్మన్ డాక్టర్ అయాచితం శ్రీధర్‌మాట్లాడుతూ హైందవ ధర్మానికి వచ్చిన ముప్పులేదని, కాని కొందరు అలజడి చేస్తున్నారని అన్నారు. సిఎం కెసిఆర్ కూడా హోమాలు, యాగాలు చేశారని గుర్తు చేశారు. ఈ సంప్రదాయ ప్రతీక సురేశ్ ఆత్మారాం అని అన్నారు. సురేశ్ ఆత్మారాం మహారాజ్ రామదాసి మాట్లాడుతూ అర్చకులు అంటే యాచకులు కాదని, వారంతా హరిస్వరూపులు అని అన్నారు. తెలంగాణ అధికార భాషా సంఘం చైర్మన్ మంత్రి శ్రీదేవి, తెలంగాణ ఫిలిం ఛాంబర్ చైర్మన్ ప్రతాని రామకృష్ణగౌడ్, తెలంగాణ బెవరేజెస్ కార్పొరేషన్ పూర్వచైర్మన్ జి.దేవి ప్రసాద్‌రావు,వంశీ సంస్థల అధినేత, కళాబ్రహ్మ డాక్టర్ వంశీ రామరాజు, బ్రాహ్మణ సంక్షేమ భవన్ వ్యవస్థాప కులు కల్లె గిరిప్రసాద్ శర్మ , బండి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని పురస్కరించు కుని పల్ల కీసేవ అనంతరం మల్లాది ఉషా, ఇతర సంగీత గురువులచే, కళాకారులచే 'సంగీత కచేరి' అద్భుతంగా సాగింది.

## ఈ నెల 19న వందేభారత్ ఎక్స్‌ప్రెస్ రైలు ప్రారంభం

**ప్రారంభించేందుకు రాష్ట్రానికి రానున్న ప్రధాని నరేంద్రమోది**

మెట్టుగూడ, జనవరి 8 ప్రభాతవార్త: తెలుగు రాష్ట్రాల ప్రజలంతా ఎంతగానో ఎదిరి చూస్తున్న వందే భారత్ రైలు ఈ నెల 19న అందుభాటులోకి రానుంది. భారతీయ రైల్వేకు ప్రత్యేక ఆకర్షణగా మారిన వందే భారత్ రైలు ప్రారంభోత్సవ కార్యక్రమానికి అధికారులు అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు. సికింద్రాబాద్ నుంచి విజయవాడ మధ్య పరుగులు పెట్టనున్న వందేభారత్ ట్రైన్ ను ప్రారంభించేందుకు ప్రధాని నరేంద్రమోది నగరానికి రానున్నారు. ఈ రైలును విశాఖపట్నం వరకు పొడగించే అవకాశం ఉందని అధికారులు చెబుతున్నారు. దీంతో పాటు మరికొన్ని రైల్వే ప్రాజెక్టులకు ప్రధాని శంఖు స్థాపనలు, ప్రారంభోత్సవాలు నిర్వహించేందుకు వీలుగా రైల్వే డిపార్ట్‌మెంట్ సన్నాహాలు చేస్తోంది. కాజీపేటలో నిర్మించ తలపెట్టిన పీరియాడికల్ ఓవర్ హాలింగ్ వ్యాగన్ వర్క్‌షాప్ ప్రాజెక్టుకు సంబంధించిన టెండర్ పనులను రైల్ వికాస్ నిగమ్ లిమిటెడ్ కొద్ది రోజుల క్రితం ఖరారు చేసిన సంఘటన తెలిసిందే. ఈ పనులను ప్రధాని నరేంద్రమోది శంఖు స్థాపన చేయనున్నారు. అదేవిదంగా రాష్ట్రంలోనే అతిపెద్ద స్టేషన్ సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ ఆధునీకరణ పనులకు సంబంధించిన సుమారు రూ. 700 కోట్ల ప్రాజెక్టుకు సంబంధించిన టెండర్లు ఇటీవలే ఖరారయ్యాయి. ఈ పనులు ప్రధాని మోది చేతుల మీదుగా ప్రారంభించేలా రైల్వే శాఖ సన్నాహాలు చేస్తుంది. దీంతో పాటు సికింద్రాబాద్ మహాబూబ్‌నగర్ రెండో లైన్ పనులు పూర్తి అయినందున ప్రధాని మోది ఈ ప్రాజెక్టును జాతికి అంకితం చేసే అవకాశం ఉంది. వందేభారత్‌తో పాటు వివిధ అభివృ పనులకు రైల్వే శాఖ శ్రీకారం చేట్టే అవకాశం ఉంది.


**IN THE COURT OF THE HON'BLE CHIEF JUDGE COURT, CITY CIVIL COURT, AT : HYDERABAD**
**E. P. No. 347 OF 2022**

**Between:**
Arvind Kucheria ...Decree Holder
**AND**
Narayana Srinivasan and Another ...Judgment Debtors

To,
**1.** Narayana Srinivasan, S/o. Ramaswamy narayan, Hindu Aged about:51years Occ: Business,
**2.** Smt.Padma Srinivasan, W/o Narayana Srinivasan Hindu, Aged about:43years Occ: Service, Both are Residents of H.No.6-3-666/B/ii/1, Panjagutta Hyderabad.

Please take notice that the decree holders herein have filed the above Execution petition in EP. No. 347 of 2022 on the file of the Hon'ble chief Judge City Civil Court at Hyderabad for implementing the decree passed in OS.NO: 21 of 2009 on the file of the above mentioned court and the same is now posted on **20/01/2023** for your appearance and please make it convenient to present either in person or through your Counsel before the above Hon'ble court at 10-30.am on **20/01/2023.** If you fail to appear on the above date the matter will be heard ex-parte.

**(By order of the Court)**
**Sri. D.Madhava Rao, D.Raghvender Rao, D.Vishal Yadav, Ch. Man Mohan,** Advocates, Hyderabad. Cell: 9959731448

**THE COURT OF THE HON'BLE IV ADDITIONAL SENIOR CIVIL JUDGE RANGA REDDY DISTRICT AT: L.B.NAGAR**
**I.A.NO. 643 OF 2022 IN O.S.NO. 984 OF 2010**

**BETWEEN:**
SMT.S.PRAMILA and others ...PETITIONERS/ PLAINTIFFS
**AND**
SRI.BURRA SRIHARI and others ...RESPONDENTS/ DEFENDANTS/ PROPOSED DEFENDANTS NOS. 24 TO 33

TO
**30.** SMT.M.SHRAVANTHI, W/o. M.Rajesh Kumar, Aged about 37 Years, Occ: Housewife, R/o. 3-6-182, Street No.14, Himayathnagar, Hyderabad.
**32.** SRI. B.VIJAYA LAKSHMI, D/o. Late Burra Sadanandam Goud, W/o. B.Rajender Kumar, Aged about 68 Years, Oc: Housewife, R/o. Flat No.103, Reddy Women's Hostel, Barkatpura, Hyderabad.

**NOTICE**

The Petitioners/Plaintiffs herein had filed the Interlocutory Applications with IA No. 639 of 2022, IA No. 642 of 2022 and IA No. 643 of 2022 in OS No.984 of 2010 seeking to Condone the Delay to bring the LR's of Defendant No.6, to bring the LR's of Defendant No.6 (i.e., Late Burra Sadanandam) on record as Defendants Nos. 24 to 33 and to SET-A-SIDE the abatement to bring the LR's of Defendant No.6 respectively which are pending for adjudication. The Hon'ble Court had Ordered for publication of this Notice for appearance of Proposed Defendant Nos. 30 and 32 and the matter is posted to **18.01.2023** at 10.30 A.M. Therefore, you may appear before the Hon'ble IV Additional Senior Civil Judge, Ranga Reddy District at L.B.Nagar, either personally or through authorized Counsel or otherwise the matter will be adjudicated in due process of Law. Hence, this Notice.

**[BY ORDER OF THE COURT]**
**M/s RESU LAW OFFICE**
**MAHENDER REDDY. N,** Advocates, # 8-2-293/82/158/A, MLA's Colony, Road No. 12, Banjara Hills, Hyderabad - 34. Tel: 040-2355 8778 / 2356 8778

**THE COURT OF THE HON'BLE IV ADDITIONAL SENIOR CIVIL JUDGE RANGA REDDY DISTRICT AT: L.B.NAGAR**
**I.A.NO. 639 OF 2022 IN O.S.NO. 984 OF 2010**

**BETWEEN:**
SMT.S.PRAMILA and others ...PETITIONERS/ PLAINTIFFS
**AND**
SRI.BURRA SRIHARI and others ...RESPONDENTS/ DEFENDANTS/ PROPOSED DEFENDANTS NOS. 24 TO 33

TO
**30.** SMT.M.SHRAVANTHI, W/o. M.Rajesh Kumar, Aged about 37 Years, Occ: Housewife, R/o. 3-6-182, Street No.14, Himayathnagar, Hyderabad.
**32.** SRI. B.VIJAYA LAKSHMI, D/o. Late Burra Sadanandam Goud, W/o. B.Rajender Kumar, Aged about 68 Years, Oc: Housewife, R/o. Flat No.103, Reddy Women's Hostel, Barkatpura, Hyderabad.

**NOTICE**

The Petitioners/Plaintiffs herein had filed the Interlocutory Applications with IA No. 639 of 2022, IA No. 642 of 2022 and IA No. 643 of 2022 in OS No.984 of 2010 seeking to Condone the Delay to bring the LR's of Defendant No.6, to bring the LR's of Defendant No.6 (i.e., Late Burra Sadanandam) on record as Defendants Nos. 24 to 33 and to SET-A-SIDE the abatement to bring the LR's of Defendant No.6 and respectively which are pending for adjudication. The Hon'ble Court had Ordered for publication of this Notice for appearance of Proposed Defendant Nos. 30 and 32 and the matter is posted to **18.01.2023** at 10.30 A.M. Therefore, you may appear before the Hon'ble IV Additional Senior Civil Judge, Ranga Reddy District at L.B.Nagar, either personally or through authorized Counsel or otherwise the matter will be adjudicated in due process of Law. Hence, this Notice.

**[BY ORDER OF THE COURT]**
**M/s RESU LAW OFFICE**
**MAHENDER REDDY. N,** Advocates, # 8-2-293/82/158/A, MLA's Colony, Road No. 12, Banjara Hills, Hyderabad - 34. Tel: 040-2355 8778 / 2356 8778

# ఫతుల్లగూడలో బస్తీ దవాఖాన ఏర్పాటు : ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి



వివరాలు తెలుసుకుంటున్న ఎమ్మెల్యే, తహసిల్దార్ తదితరులు

**ఎల్.బి.నగర్, డిసెంబర్ 8 ప్రభాతవార్త:** ప్రజల ఆరోగ్య పరిస్థితిని దృష్టిలో పెట్టుకొని బస్తీ దవాఖాన ఏర్పాటు చేస్తున్నట్లు ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి పేర్కొన్నారు. నాగోల్ డివిజన్ ఫతుల్లాగూడ సర్వే నెంబర్ 58లో 300 గజాల స్థలంలో నూతన బస్తి దవాఖాన ఏర్పాటుకు సంబంధించి ఆదివారం ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి, ఉప్పల్ తహసిల్దార్ గౌతమ్‌కుమార్ స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా సుధీర్‌రెడ్డి మాట్లాడుతూ గతంలోనే ఇక్కడ బస్తి దవాఖాన మంజూరైందని తెలిపారు. అయితే కొందరు ప్రైవేటు వ్యక్తులు కోర్టును ఆశ్రయించడంతో పనులు చేయడం కాస్త ఆలస్యం జరిగిందన్నారు. బస్తీలో చాలా మంది నిరుపేద కుటుంబ ప్రజలు నివసిస్తున్నారని వారి ఆరోగ్య పరిరక్షణను దృష్టిలో పెట్టుకొని కోర్టు కేసు ఉపసంహరణ చేసుకోవడంతో సమస్య సుఖాంతమైందన్నారు. దవాఖాన కోసం వారు 300గజాల స్థలం ఇవ్వడానికి ముందుకు వచ్చారని తెలిపారు. ఉప్పల్ తహసిల్దార్ నేతృత్వంలో రెవెన్యూ అధికారులతో కలిసి బస్తి దవాఖానకోసం సరిహద్దులు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. బస్తి దవాఖాన స్థలంలో కొన్ని రోజుల తర్వాత ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కూడా ఏర్పాటు చేస్తామన్నారు. స్థానికంగా నూతన కమ్యూనిటి హాల్ కూడా ఏర్పాటు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఆనంతుల రాజారెడ్డి, తూర్పాటి చిరంజీవి, సుర్వీ రాజుగౌడ్, అనిత, తూర్పాటి కృష్ణ, నారాయణమ్మ, మరియమ్మ, విజయ, ప్రభాకర్ పాల్గొన్నారు.

# రాష్ట్ర అభివృద్ధిని విస్మరించిన సిఎం కెసిఆర్ : మల్‌రెడ్డి రంగారెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న మల్‌రెడ్డి రంగారెడ్డి తదితరులు

**తుర్కయంజాల్, డిసెంబర్ 8 ప్రభాతవార్త:** తుర్కయంజాల్ మున్సిపాలిటీ తొర్రూర్ క్యాంప్ కార్యాలయంలో ఇబ్రహీంపట్నం నియోజకవర్గ ముఖ్య కార్యకర్తల సమావేశం ఏర్పాటు జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా మాజీ ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి హాజరై మాట్లాడుతూ సిఎం కెసిఆర్ రాష్ట్రంలో అభివృద్ధి కార్యక్రమాలను పూర్తిగా విస్మరిస్తున్నారని ఆరోపించారు. జనవరి 26వ తేదీ నుండి టిపిసిసి అధ్యక్షుడు ఎనుముల రేవంత్‌రెడ్డి చేపట్టబోయే పాదయాత్ర హాత్ సే హాత్ జోడో యాత్ర, నియోజకవర్గంలోని పాదయాత్ర, మండల మున్సిపాలిటీల కొత్త కమిటీల నియామకంపై సమీక్ష సమావేశం ఏర్పాటు చేసారు. కాంగ్రెస్‌తోనే అభివృద్ధి సాధ్యమన్నారు. కేసీఆర్ కుటుంబ పాలన సాగిస్తూ రాష్ట్ర ప్రజలను వంచిస్తున్నారని ప్రశ్నించే వారిని టార్గెట్ చేస్తూ ఇబ్బందులకు గురిచేస్తున్నారని, బంగారుతెలంగాణ మారుస్తానంటూ భ్రష్టు పట్టిన తెలంగాణ ఎక్కడ వేసిన గొంగడి అక్కడే ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎల్బీనగర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి మల్‌రెడ్డి రామిరెడ్డి, సీనియర్ నాయకులు గుండ్లపల్లి ధనరాజ్‌గౌడ్, టీపీసీసీ సభ్యులు కౌన్సిలర్ కాకుమాను సునీల్,, కాంగ్రెస్ పార్టీ ఫ్లోర్ లీడర్ కోసికే ఐలయ్య, మున్సిపాలిటీ కాంగ్రెస్ అధ్యక్షురాలు కొత్తకుర్మా మంగమ్మ శివకుమార్, కౌన్సిలర్లు నక్క శివలింగం గౌడ్, బొక్క రవీందర్ రెడ్డి, కంబాలపల్లి ధనరాజ్, బండారి బాలరాజ్, కొండ్రు మల్లేష్, నాయకులు వంగేటి గోపాల్ రెడ్డి, కుంట గోపాల్ రెడ్డి, మర్రి మహేందర్ రెడ్డి, రేవెల్లి యాదగిరి, నాలుగు మున్సిపాలిటీల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛభారత్‌లో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలి: సామ రంగారెడ్డి



చెత్తను రిక్షాలో వేస్తున్న సామ రంగారెడ్డి

**సైదాబాద్, జనవరి 8 ప్రభాతవార్త:** స్వచ్ఛ భారత్‌లో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని బిజెపి రంగారెడ్డి అర్బన్ జిల్లాఅధ్యక్షుడు సామ రంగారెడ్డి అన్నారు. స్వచ్ఛ ఎల్బీనగర్‌లో భాగంగా హస్తినాపురం డివిజన్ భూపేష్‌గుప్తా నగర్ నల్ల పోచమ్మ దేవాలయం పరిసర ప్రాంతాల్లో చెత్తా చెదారాన్ని తొలగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూపేష్‌గుప్తానగర్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల పరిసర ప్రాంతాలు తాగుబోతులకు అడ్డాలుగా మారాయని, పారిశుధ్యం పూర్తిగా అధ్వాన్నంగా మారిందని, పారిశుధ్య లోపంవల్ల పాఠశాలలోని మూత్రశాలలు అంటురోగాల వ్యాప్తి కేంద్రాలుగా మారాయన్నారు. పాఠశాలలో మూత్రశాలలు, తరగతి గదులు, సిబ్బంది కొరత ఉన్నా ఎమ్మెల్యే పట్టించుకోవడం లేదని విమర్శించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు నరేష్‌యాదవ్, ఎరుకల మల్లేష్‌గౌడ్, అమరేందర్ రెడ్డి, రాజుగౌడ్,బుగ్గ రాములు, శశిధర్‌రెడ్డి, రాంచంద్రారెడ్డి, రాజేంద్రప్రసాద్, జీవన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పిఆర్‌టియు రంగారెడ్డి జిల్లా క్యాలెండర్ ఆవిష్కరణ



క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న రాష్ట్ర అధ్యక్షుడు శ్రీపాల్‌రెడ్డి

**సైదాబాద్, జనవరి 8 ప్రభాతవార్త:** రంగారెడ్డి జిల్లా పిఆర్‌టియు నూతన సంవత్సర డైరీ, క్యాలెండర్, స్టిక్కర్స్ ఆవిష్కరణను కర్మన్‌ఘాట్ ధ్యానాంజనేయస్వామి దేవాలయ ఆవరణలో నిర్వహించారు. పిఆర్‌టియు జిల్లా అధ్యక్షుడు గోవర్ధన్ యాదవ్‌ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర అధ్యక్షుడు పింగిలి శ్రీపాల్‌రెడ్డి, ఎమ్మెల్సీ కూర రఘోత్తంరెడ్డిలు హాజరయ్యారు. ఈ సందర్భంగా శ్రీపాల్‌రెడ్డి మాట్లాడుతూ 77 వేల మంది ఉపాధ్యాయులతో ప్రపంచంలోనే అత్యధిక సభ్యత్వం కలిగిన సంఘంగా పిఆర్‌టియు ఉందన్నారు. ఎమ్మెల్సీ రఘోత్తం రెడ్డి మాట్లాడుతూ పంచాయత్ రాజ్ ఉపాధ్యాయులతో పాటు కెజిబివి, మోడల్ స్కూల్స్, ఎస్‌సి, ఎస్‌టి, బిసి గురుకులాల ఉపాధ్యాయుల సమస్యలపై పిఆర్‌టియు పోరాటం చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో పిఆర్‌టియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బీరెల్లి కమలాకర్, ఎమ్మెల్సీ అభ్యర్థి గుర్రం చెన్నకేశవరెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి సాము మహేందర్‌రెడ్డి, గౌరవాధ్యక్షుడు వెంకట్‌రెడ్డి,కృష్ణారెడ్డి, సంజీవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నాచారం డిపిఎస్‌లో ఘనంగా కేంబ్రిడ్జి ఎక్స్‌ప్లోరర్స్ ఎక్స్‌పో



విద్యార్థులకు జ్ఞాపికను అందజేస్తున్న ప్రతినిధులు

**నాచారం, జనవరి 8 ప్రభాతవార్త:** విద్యార్థులకు విద్యతోపాటు క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతో ఉపయోగపడుతాయని ఢిల్లీ పబ్లిక్ స్కూల్ కేంబ్రిడ్జి వింగ్ చైర్మన్ మల్క కొమురయ్య పేర్కొన్నారు. డిపిఎస్ ఆధ్వర్యంలో ది ఎక్స్‌ప్లోరర్స్ ఎక్స్‌పో పేరుతో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కొమురయ్య మాట్లాడుతూ తమ స్కూల్స్‌లల్లో విద్యార్థులకు విద్యతో పాటు క్రమశిక్షణ, క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాల్లో శిక్షణ నిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో డీపీఎస్ సీఈవో యశస్వీ, ప్రిన్సిపల్ సునీత, వైస్ ప్రిన్సిపల్ శాంతిఆంథోని, ఐఐసీటీసైంటిస్ట్ డా. శశి కలివెండి, ఇన్ఫోసిస్ సీనియర్ ప్రిన్సిపల్ కన్సల్టెంట్ నివాస్,కిషోర్ బొర్రా, శివ శ్రీనివాస్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.

## ప్రజయ్‌నివాస్‌లో ముగ్గుల పోటీలు

**ఎల్.బి.నగర్, డిసెంబర్ 8 ప్రభాతవార్త:** కొత్తపేట డివిజన్ మోహన్‌నగర్ ప్రజయ్‌నివాస్ ఫేస్1లో సంక్రాంతి పండగ పర్వదినాన్ని పురస్కరించుకొని ముగ్గుల పోటీలు నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా, న్యాయ నిర్ణేతలుగా కార్పొరేటర్ పవన్‌కుమార్, కొత్తపేట డివిజన్ బిఆర్ఎస్ అధ్యక్షుడు లింగాల రాహుల్‌గౌడ్, బొగ్గారపు వరుణ్, అబ్దుల్లాహున్నిసా హాజరయ్యారు. మహిళలు పెద్ద ఎత్తున ముగ్గులు వేశారు. ఈ పోటీలలో ప్రథమ బహుమతి మహేశ్వరీ, ద్వితీయ బహుమతి పావని, తృతీయ బహుమతి శృతి గెలుపొందారు. ఈ కార్యక్రమంలోకాలనీ అసోసియేషన్ నూతన కమిటీ అధ్యక్షుడు వి.రామారావు, ఉపాధ్యక్షుడు జి.లింగేష్, ప్రధాన కార్యదర్శి ఎన్.ప్రసాద్‌రెడ్డి, శివసాయి, జి.కృష్ణారెడ్డి పాల్గొన్నారు.

## 11న రామంతాపూర్‌లో బిఎల్‌ఆర్ ట్రస్ట్ ముగ్గుల పోటీలు

**రామంతాపూర్, జనవరి 8 ప్రభాతవార్త :** బిఎల్‌ఆర్ ట్రస్ట్ వ్యవస్థాపకులు బండారి లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో ఈనెల 11న రామంతాపూర్ ఇందిరానగర్ చిన్న చెరువు వద్ద ముగ్గుల పోటీలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు చాంద్‌పాషా తెలిపారు. ముగ్గుల పోటీలలో పాల్గొనే మహిళలకు ప్రతి ఒక్కరికి బహుమతులు అందజేస్తామని, మొదటి బహుమతి రూ.15 వేలు, ద్వితీయ బహుమతి రూ.పది వేలు, తృతీయ బహుమతి రూ.5వేలు ఇస్తామని తెలిపారు. ఈనెల 11న మధ్యాహ్నం రెండు గంటలకు పోటీలు జరుగుతాయని, మహిళలు భారీ ఎత్తున పాల్గొనాలని సూచించారు. విజేతలకు బిఎల్‌ఆర్ ట్రస్ట్ చైర్మన్ బండారి లక్ష్మారెడ్డి చేతుల మీదుగా బహుమతులు అందజేస్తామని తెలిపారు. ఇతర వివరాలకు 9959022199 ఫోన్ నెంబర్‌లో సంప్రదించాలని కోరారు.

## ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి : ఏసిపి శంకర్‌రాజు

**మలక్‌పేట, జనవరి 8 ప్రభాతవార్త :** వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలను పాటించాలని బేగంపేట ట్రాఫిక్ ట్రైనింగ్ ఇనిస్టిట్యూట్ ఏసిపి జి.శంకర్‌రాజు పేర్కొన్నారు. దిల్‌సుక్‌నగర్‌లోని ప్రగతి మహిళా డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు ట్రాఫిక్ అవగాహన శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ ట్రాఫిక్ నిబంధనలను పాటించి సురక్షితంగా ఇంటికి చేరుకోవాలని విద్యార్థులకు వివరించారు. ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించాలని, ఇతర వాహనాలకు ఆటంకం కలిగించకుండా నడపాలని సూచించారు. ప్రజల రక్షణే ట్రాఫిక్ పోలీసుల ముఖ్య ఉద్దేశమని తెలిపారు. అనంతరం ట్రాఫిక్‌నిబంధనలపై పవర్ పాయింట్ ప్రజంటెషన్ ఇచ్చారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ మంజురెడ్డి, ఎస్ఐ జయంత్, ట్రాఫిక్ సిబ్బంది అబ్దుల్ మాజిద్‌ఖాన్, చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

## నాణ్యత ప్రమాణాలను పాటించాలి

**ఎల్.బి.నగర్, డిసెంబర్ 8 ప్రభాతవార్త:** అభివృద్ధి పనుల విషయంలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని చైతన్యపురి డివిజన్ బిఆర్ఎస్ నాయకులు చంద్రశేఖర్‌రెడ్డి పేర్కొన్నారు. చైతన్యపురి డివిజన్ హనుమాన్‌నగర్, చైతన్యపురి, ఫణిగిరి కాలనీలలో జరుగుతున్న రోడ్డు పనులను చంద్రశేఖర్‌రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకొని డివిజన్లో అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నారని తెలిపారు. కార్యక్రమంలో కాలనీ సభ్యులు కిషన్, పవన్, జాఫర్, సంతోష్, నర్సింహారెడ్డి, నాయకులు కృష్ణ, సంతోష్ యాదవ్ పాల్గొన్నారు.

## రైతుల సంక్షేమానికి కృషి : అనితానాయక్

**మలక్‌పేట, జనవరి 8 ప్రభాతవార్త :** రైతులకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి వారి సంక్షేమానికి కృషి చేస్తామని హైదరాబాద్ నగర వ్యవసాయ మార్కెట్ కమటీ చైర్‌పర్సన్ అనితానాయక్ పేర్కొన్నారు. వ్యవసాయ శాఖ మంత్రి నిరంజన్‌రెడ్డిని చైర్‌పర్సన్ అనితానాయక్ కలిసి పుష్పగుచ్చాలను అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నగర వ్యవసాయ మార్కెట్ కమిటీ పరిధిలోని మార్కెట్ల అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్‌జిఎస్ దామోదర్, డైరెక్టర్లు నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎంవిఎస్‌ఆర్ కళాశాలలో ముగిసిన జాతీయ సదస్సు

**సరూర్‌నగర్, జనవరి 8 ప్రభాతవార్త:** నాదర్‌గుల్‌లోని ఎంవిఎస్‌ఆర్ కాలేజీలో పరిశ్రమల్లో సాంకేతిక పురోగతిలో కృత్రిమ మేధస్సు పాత్రపై గత రెండు రోజులుగా జరుగుతున్న జాతీయ సదస్సు ముగిసింది. ది ఇన్సిస్టిట్యూట్ ఆఫ్ ఇంజనీర్స్, ఎంవిఎస్‌ఆర్ కాలేజీ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ సదస్సులో అనేక అంశాలపై ప్రొఫెసర్లు వివరించారు. ముగింపు కార్యక్రమంలో రాష్ట్ర సాంకేతిక విద ఆయ కమిషనర్ నవీన్ మిట్టల్ పాల్గొన్నారు.

## ఘనంగా గ్యార్వీ షరీఫ్ ఉత్సవాలు



గ్యార్వీ షరీఫ్ ఉత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే బేతి తదితరులు

**ఉప్పల్,జనవరి 8 ప్రభాతవార్త :** చిలుకానగర్‌లో గ్యార్వీ షరీఫ్ ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. చిలుకానగర్ మైనార్టీ సెల్‌నాయకులు ఇర్షద్‌ఖాన్ ఉప్పల్ ఖాన్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ ముస్లిం, మైనార్టీల అభ్యున్నతికి తమ వంతు కృషి చేస్తామన్నారు. కుల,మతాలకతీతంగా గ్యార్వీ షరీఫ్ ఉత్సవాలు వైభవంగా చేసుకోవడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు వెంకటేశ్వర రెడ్డి, సాయిజెనశేఖర్, పల్లె నర్సింగ్‌రావు, పిట్టల నరేష్, ఈరెల్లి రవీందర్‌రెడ్డి, కొంపల్లి రాజ్‌కుమార్, ఖాజామైనుద్దీన్, రఫీక్, అక్బర్, తిరుమల్, పరమేశ్ తదితరులు పాల్గొన్నారు.

## బాలాపూర్ చెరువు సుందరీకరణను స్వాగతించాలి: ఇబ్రాం శేఖర్



చెరువును సందర్శించి మాట్లాడుతున్న ఇబ్రాం శేఖర్

**సరూర్‌నగర్, జనవరి 8 ప్రభాతవార్త:** బాలాపూర్ పెద్దచెరువు సుందరీకరణ పనులను రాజకీయాలకతీతంగా అందరూ స్వాగతించాలని బడంగ్‌పేట్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ ఇబ్రాం శేఖర్ కోరారు. ఆదివారం ఆయన ఇరిగేషన్ ఎఇఇతో కలిసి బాలాపూర్ చెరువును సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో ఎన్నడూ లేని విధంగా హెచ్ఎండిఎ నిధులతో బాలాపూర్ పెద్ద చెరువు సుందరీకరణకు నోచుకుంటున్నదని తెలిపారు. అయితే చెరువు వద్ద సుందరీకరణ పనులే తప్ప ఎలాంటి కబ్జా జరగడం లేదన్నారు. చెరువు అభివృద్ధి పనుల పట్ల ఎలాంటి అపోహలు వద్దని, పార్టీలకతీతంగా అందరూ సహకరిస్తే పెద్ద చెరువు అందంగా తయారవుతుందన్నారు. కార్యక్రమంలో వంగేటి లక్ష్మారెడ్డి, అత్తాపురం శ్రీనివాస్‌రెడ్డి, పోరెడ్డి వెంకటరెడ్డి, తిమ్మని గిరీష్, అరవింద్‌లతో పాటు పలువురు పాల్గొన్నారు.

## పెరుగుతున్న జనాభా అవసరాలకు అనుగుణంగా సదుపాయాలు కల్పిస్తాం



సీసీరోడ్డును ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే, కార్పొరేటర్

**హయత్‌నగర్, జనవరి 8 ప్రభాతవార్త:** శివారు ప్రాంత కాలనీల అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నామని ఎల్.బి.నగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి అన్నారు.హయత్‌నగర్ డివిజన్ పర్వత్‌నగర్‌లో 40 లక్షల రూపాయల వ్యయంతో ఏర్పాటు చేసిన సీసీరోడ్డును ఆయన కార్పొరేటర్ కళ్లెం నవజీవన్‌రెడ్డితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పెరుగుతున్న జనాభా అవసరాలకు అనుగుణంగా కాలనీల్లో సదుపాయాలను కల్పించి ఇబ్బందులు లేకుండా చూస్తామన్నారు. కార్యక్రమంలో నాయకులు సామ తిరుమల్‌రెడ్డి, బండారి భాస్కర్, చెన్నగోని శ్రీధర్‌గౌడ్, కాలనీ అధ్యక్షుడు సందీప్‌రెడ్డి, కార్యదర్శి వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు.

**మోడ్రన్ దోబీఘాట్ నిర్మించాలని వినతి...** హయత్‌నగర్ మండల సర్వేనెంబరు 207లోని ఈదమ్మ రజక సంఘానికి చెందిన స్థలంలో మోడ్రన్ దోబీఘాట్ నిర్మించాలని కోరుతూ చెన్నగోని శ్రీధర్‌గౌడ్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యేకు వినతిపత్రం సమర్పించారు. దీనిపై ఎమ్మెల్యే స్పందిస్తూ... 24 గుంటల స్థలంలో మోడ్రన్ దోబీఘాట్ నిర్మాణానికి 95లక్షల వ్యయంతో ప్రతిపాదనలు సిద్ధం చేశామని, త్వరలోనే పనులు ప్రారంబిస్తామని హామీనిచ్చారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ డివిజన్ యూత్‌వింగ్ అధ్యక్షుడు రాకేష్‌కుమార్, రజక సంఘం సభ్యులు బాలయ్య, లక్ష్మీదాస్, కిషోర్, రాజు పాల్గొన్నారు.

## చర్చి అభివృద్ధికి సహకారం అందిస్తాం : ఎమ్మెల్యే బలాల



సమావేశంలో ప్రసంగిస్తున్న ఎమ్మెల్యే బలాల తదితరులు

**మలక్‌పేట, జనవరి 8 ప్రభాతవార్త :** చర్చి అభివృద్ధికి తమ వంతుసహకారం అందిస్తామని మలక్‌పేట ఎమ్మెల్యే అహ్మద్ బలాల పేర్కొన్నారు. మలక్‌పేట క్రిస్టియన్ లైఫ్ సెంటర్ చర్చి 24వ వార్షికోత్సవ వేడుకలకు ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ చర్చిని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామని హామీనిచ్చారు. అనంతరం చర్చి ఫౌండర్, పాస్టర్ ప్రభుచరణ్ మాట్లాడుతూ చర్చి అభివృద్ధికి సహాయ సహకారాలు అందించిన ఎమ్మెల్యే బలాలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ప్రతి ఒక్కరూ సోదర భావంతో మెలగాలన్నారు. ఈ కార్యక్రమంలో తీగల అజిత్‌రెడ్డి, చర్చి పాస్టర్ వన్య ఇమాన్యుయేల్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ



క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న కార్పొరేటర్ సునీత తదితరులు

**మల్కాజిగిరి, డిసెంబర్ 8 ప్రభాతవార్త:** ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు ఆదేశాల మేరకు గౌతమ్‌నగర్ డివిజన్ పరిధిలోని హిల్‌టాప్ కాలనిలో కాలని వెల్ఫేర్ అసోసియేషన్ నూతన సంవత్సర క్యాలెండర్‌ను డివిజన్ కార్పొరేటర్ మేకల సునీత రాముయాదవ్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు మేకల రాముయాదవ్, నాయకులు, కార్యకర్తలు, వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## పేదలకు ఉచిత వైద్య సేవలు అందించాలి: మేయర్ పారిజాత



వైద్య శిబిరాన్ని ప్రారంభించి పరిశీలిస్తున్న మేయర్ పారిజాత

**సరూర్‌నగర్, జనవరి 8 ప్రభాతవార్త:** పేదలకు ఉచితంగా వైద్యసేవలు అందించడానికి ప్రైవేటు ఆసుపత్రులు ముందుకు రావాలని బడంగ్‌పేట్ కార్పొరేషన్ మేయర్, టిపిసిసి ప్రధాన కార్యదర్శి చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి కోరారు. బడంగ్‌పేట్ ప్రభుత్వ పాఠశాలలో ఆదివారం ప్రతిమ ఆసుపత్రి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని మేయర్ ప్రారంభించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ వైద్యం ఖరీదు అవుతున్న నేటి పరిస్థితుల్లో పేదలకు ఉచిత వైద్యం అందించాల్సిన అవసరం ఉందన్నారు. ముఖ్యంగా ప్రజల్లో ఆరోగ్య అవగాహన పెంచాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో డిసిసి ప్రధాన కార్యదర్శి, భాగ్యనగర్ సొసైటీ వైస్ ఛైర్మన్ బంగారు బాబు, బడంగ్‌పేట్ మాజీ వైస్ ఛైర్మన్ చిగిరింత నర్సింహారెడ్డి, కార్పొరేటర్లు పెద్దబావి సుదర్శన్‌రెడ్డి, బండారి మనోహర్, నేనావత్ బాలునాయక్, నాయకులు బోయపల్లి రాఘవేందర్‌రెడ్డి, గట్టు బాలకృష్ణ, అమృతానాయుడు, సుభాన్ యాదవ్, సామ వరుణ్‌రెడ్డిలతో పాటు ఆసుపత్రి వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

## సచివాలయనగర్ కాలనీ అభివృద్ధికి కృషి : కార్పొరేటర్ లచ్చిరెడ్డి



లచ్చిరెడ్డిని సన్మానిస్తున్న కుర్మారావు తదితరులు

**వనస్థలిపురం, జనవరి 8 ప్రభాతవార్త :** సచివాలయనగర్ కాలనీ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి పేర్కొన్నారు. నూతనంగా ఎన్నికైన సచివాలయనగర్ కాలనీ సంక్షేమ సంఘం నాయకులు ఆదివారం కార్పొరేటర్‌ను కలిసి కాలనీ అభివృద్ధికి కృషి చేయాలని ఆయనను కోరారు. అందుకు స్పందించిన కార్పొరేటర్ కాలనీలో సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకువస్తే పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు కుర్మారావు, అసోసియేషన్ సభ్యులు బి.హనుమంతరావు, సాంబశివరావు, ఆలేటి రవికుమార్, గోపాల్‌రెడ్డి, తడకమళ్ల రవికుమార్, శ్రీధర్, బాల్‌రెడ్డి, ఆంజనేయులు, నర్సింహ్మారెడ్డి,జనార్ధన్‌రావు, సీతారామశాస్త్రి తదితరులు పాల్గొన్నారు.

## రంగోలి పోటీల విజేతలకు బహుమతుల పంపిణి

**సరూర్‌నగర్, జనవరి 8 ప్రభాతవార్త:** మీర్‌పేట్ కార్పొరేషన్‌లోని నందిహిల్స్ చౌరస్తాలో ఆదివారం రంగోలి పోటీల విజేతలకు బహుమతులను పంపిణీచేశారు. నందిహిల్స్ ఫేజ్-1 కాలనీలో అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ముగ్గుల పోటీల సందర్భంగా విజేతలను ఎంపిక చేశారు. ముగ్గుల పోటీలకు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కార్పొరేటర్ పెండ్యాల శివపార్వతినర్సింహ విజేతల్లో మొదటి బహుమతి కింద రూ.3 వేలు, 2వ బహుమతి కింద రూ.2వేలు, మూడవ బహుమతి కింద రూ.వెయ్యి, పోటీల్లో పాల్గొన్న వారందరికీ ప్రోత్సాహక బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు వెంకటేశ్‌ముదిరాజ్, ప్రధాన కార్యదర్శి రఘునాథ్‌రెడ్డి, నాగేశ్‌యాదవ్, జగన్మోహన్‌రావు, దుర్గయ్య, తిరుపతిరెడ్డి కాలనీవాసులు పాల్గొన్నారు.

## వాసవి కాలనీలో వెల్లివిరిసిన ఆధ్యాత్మిక శోభ : చిలుక

**ఎల్.బి.నగర్, డిసెంబర్ 8 ప్రభాతవార్త:** వాసవికాలనీలో ఆధ్యాత్మిక శోభ వెల్లివిరుస్తోందని కాలనీ సభ్యుడు చిలుక ఉపేందర్‌రెడ్డి పేర్కొన్నారు. ఆర్కేపురం డివిజన్ వాసవికాలనీలోని వాసవి ఆధ్యాత్మిక కేంద్రంలో ఆధ్యాత్మికతను పెంపొందించడానికి వాసవి కన్యకాపరమేశ్వరి దేవాలయ ప్రతిష్ట మహోత్సవం నిర్వహించి ప్రజలను సనాతన ధర్మం వైపు నడిపించడానికి వాసవికాలనీ సంక్షేమ సంఘం ఫౌండర్ అధ్యక్షుడు గౌరిశెట్టి చంద్రశేఖర్‌గుప్త చేస్తున్న కృషికి ఆదివారం కాలనీవాసులు ఆయనను శాలువాతో సత్కరించారు. వాసవికాలనీలో ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చంద్రశేఖర్‌గుప్తా అన్ని చర్యలు చేపడుతున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అయిత అంజయ్య, శ్రీధర్, కృష్ణయ్య, రామస్వామి, కృష్ణమూర్తి, మాలే అనిల్, శ్రీకాంత్, రాజు, వీరరెడ్డి, గౌరీశంకర్ తదితరులు పాల్గొన్నారు.

క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న నాయకులు

## ఓల్డ్ మలక్‌పేటలో నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ

**మలక్‌పేట, జనవరి 8 ప్రభాతవార్త :** ఓల్డ్ మలక్‌పేట ఉత్సవ కమిటీ ఛైర్మన్ చౌకి రవికుమార్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షుడు కొమిరెల్లి రాజశేఖర్‌రెడ్డి హాజరై క్యాలెండర్ ఆవిష్కరణ చేసి పంపిణీ చేసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం నూతన సంవత్సర క్యాలెండర్లను పంపిణీ చేయడం ఆనవాయితీ అని ఈ సంవత్సరం క్యాలెండర్లను ప్రజలకు పంపిణీ చేసామన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు చౌకి రవికుమార్, ముద్దసాని సందీప్‌రెడ్డి, కనకబోయిన లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ గ్రామాన మహిళా సమాఖ్య కమిటీలు ఏర్పాటు చేయాలి

**సరూర్‌నగర్, జనవరి 8 ప్రభాతవార్త:** మహిళా సమాఖ్య కమిటీలను గ్రామ గ్రామాన ఏర్పాటు చేయాలని రంగారెడ్డి జిల్లా అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సమాఖ్య కార్యదర్శి బి.సుజాత పిలుపునిచ్చారు. బడంగ్‌పేట్ కార్పొరేషన్ పరిధిలోని కుర్మల్‌గూడలో ఆదివారం మహిళా సమాఖ్య నాయకురాలు ఎం.అరుణ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మండల ముఖ్య కార్యకర్తల సమావేశానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సుజాత మాట్లాడుతూ మహిళల్లో చైతన్యం తీసుకురావడానికి ఎఐఎఫ్‌డిడబ్ల్యు కృషి చేస్తున్నదనీ అయితే క్షేత్ర స్థాయిలో సమాఖ్య బలోపేతానికి కమిటీలు వేయాలని సూచించారు. సోమవారం నగరంలోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగే కామ్రేడ్ బిఎన్‌రెడ్డి శత జయంతి వేడుకల్లో మహిళా నాయకురాళ్లు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్వరూప, నాగేంద్రమ్మ, జగదాంబ, సంధ్యారాణిలతో పాటు పలువురు పాల్గొన్నారు.

## ఉప్పల్ మినీ శిల్పారామంలో ఆకట్టుకున్న నాట్య ప్రదర్శనలు



నాట్య ప్రదర్శనలు ఇస్తున్న కళాకారులు

**ఉప్పల్, జనవరి 8 ప్రభాతవార్త :** ఉప్పల్ మినీ శిల్పారామంలో వారంతపు సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా ఆదివారం నాట్యగురువు చింతత చైతన్య శిష్య బృందంచే కూచిపూడి నృత్యప్రదర్శన ఆహుతులను ఆకట్టుకుంది. ఈ సందర్భంగా మహాగణపతిమ్, తిల్లాన,కృష్ణం కలాపం,అయిగిరి నందిని, శివాష్టకం, చందాన చర్చిత, తదితర అంశాలను ప్రదర్శించారు. కళాకారులు సిద్ధిక్ష, రాజు, శేషుశారణ్య, స్వాతిక, శ్రీ వాహిని, గుణసాయి, శ్రేయ తమ ప్రదర్శనలతో ఆకట్టుకున్నారు. ఆదివారం సెలవు దినం కావడంతో సందర్శకుల నుంచి మంచి స్పందన వచ్చిందని నిర్వాహకులు తెలిపారు.

## చదువుతో పాటు క్రీడల్లో రాణించాలి



రాష్ట్రస్థాయికి ఎంపికైన విద్యార్థులతో కార్పొరేటర్

**హయత్‌నగర్, జనవరి 8 ప్రభాతవార్త:** విద్యార్థులు చదువుతో పాటు ఆట, పాటలలో నైపుణ్యం సాధించి జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించాలని హయత్‌నగర్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్‌రెడ్డి అన్నారు. హయత్‌నగర్ జడ్పీహెచ్ఎస్ విద్యార్థులు 20 మంది హాకీలో జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా పాఠశాలలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఆయన రాష్ట్రస్థాయి హాకీకి ఎంపికైన విద్యార్థులను అభినందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... విద్యార్థులు లక్ష్యాలను నిర్దేశించుకుని వాటిని సాధించేందుకు కృషిచేయాలని సూచించారు. పాఠశాలలో సౌకర్యాల కల్పనతో పాటు క్రీడా సదుపాయాలను సమకూర్చేందుకు చర్యలు తీసుకుంటానని తెలిపారు. విద్యార్థులు ఉన్నత స్థానాలకు చేరి తల్లిదండ్రులకు, పాఠశాలకు మంచిపేరు తీసుకురావాలని సూచించారు. కార్యక్రమంలో గ్రామపెద్దలు నక్కదర్శన్, హాకీ జిల్లా ప్రతినిధి భాస్కర్‌రెడ్డి, నాయకులు సంఘీ అశోక్, భాస్కర్‌సాగర్ పాల్గొన్నారు.

## నేరాల నివారణకు సిసి కెమెరాలు దోహదం : కార్పొరేటర్ రజితరెడ్డి



సిసి కెమెరాలను ప్రారంభిస్తున్న కార్పొరేటర్ రజితరెడ్డి

**ఉప్పల్, జనవరి 8 ప్రభాతవార్త :** ఉప్పల్ డివిజన్ సత్యనగర్ కాలనీలో నూతనంగా ఏర్పాటుచేసిన సిసి కెమెరాలను కార్పొరేటర్ మందముల్ల రజిత పరమేశ్వర్‌రెడ్డి ప్రారంభించారు. సత్యనగర్‌కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా మాట్లాడుతూ కాలనీ సంఘం నేతలు సొంత నిధులతో సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకోవడం అభినందనీయమన్నారు. నేరాల నివారణకు సిసి కెమెరాలు తోడ్పాటు అందిస్తాయన్నారు. కాలనీ సంఘం నేతలు పోగుల దయాకర్‌రెడ్డి, పోగుల ఎల్లారెడ్డి, కాటేపల్లి విజయ్‌కుమార్, సత్యనారాయణ, ఉప్పల రాజు మాట్లాడుతూ కాలనీ సంఘం సహకారంతో సిసి కెమెరాల ఏర్పాటుకు తగు చర్యలు తీసుకుంటున్నామన్నారు.

## మహిళా శక్తి మరింత బలోపేతం కావాలి : కమలసుధీర్‌రెడ్డి



ముగ్గులను పరిశీలిస్తున్న కమల సుధీర్‌రెడ్డి, రాహుల్‌గౌడ్

**ఎల్.బి.నగర్, డిసెంబర్ 5 ప్రభాతవార్త :** మహిళలు అన్ని రంగాలలో అభ్యున్నతి సాధించాలని ఎల్బీనగర్ ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి సతీమణి కమలసుధీర్‌రెడ్డి పేర్కొన్నారు. కొత్తపేట డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు లింగాల రాహుల్‌గౌడ్ ఆధ్వర్యంలో కొత్తపేట డివిజన్ జైన్‌మందిర్ వద్ద సంక్రాంతి ముగ్గుల పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆమె ముఖ్యఅతిథిగా హాజరై ముగ్గులను పరిశీలించి విజేతలుగా నిలిచిన వారికి బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా కమలసుధీర్‌రెడ్డి మాట్లాడుతూ మహిళా శక్తి మరింత బలోపేతం కావాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎల్బీనగర్ మున్సిపల్ మాజీ వైస్‌చైర్మన్ లింగాల నాగేశ్వరరావు, కాలనీవాసులు మల్లేశం, కామేశ్వరరావు,మురళీధర్‌రావు, రామారావు, తాళ్ల శ్రీశైలం, విజయగౌడ్, రూపసింగ్, సునీలారెడ్డి, పద్మ రమణ, సతీష్, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా నాగార్జున పాఠశాల వార్షికోత్సవం




నృత్య ప్రదర్శన ఇస్తున్న చిన్నారులు

**సైదాబాద్,జనవరి 8 ప్రభాతవార్త:** చంపాపేట డివిజన్ గాయత్రినగర్‌లోని నాగార్జున ది నెక్స్ట్ జెన్ స్కూల్ తొమ్మిదవ వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులు ప్రదర్శించిన వెంకటేశ్వర కళ్యాణం, పర్యావరణ పరిరక్షణ, బాలికా సంరక్షణ వంటి నృత్య ప్రదర్శనలు అందరిని ఆకట్టుకున్నాయి. ముఖ్య అతిథిగా పాల్గొన్న నాగార్జున విద్యాసంస్థల ఛైర్మన్ గుమ్మకొండ విఠల్‌రెడ్డి మాట్లాడుతూ విద్యాబోధనలో నాణ్యతా ప్రమాణాలను ప్రాధాన్యంగా తీసుకున్నందువల్ల తాము ప్రతి ఏడాది పదవ తరగతిలో ఉత్తమ ఫలితాలను సాధిస్తున్నామన్నారు. గత ఏడాది జిపిఏ 10 పాయింట్లు సాధించిన 14 మంది విద్యార్థులకు రూ.5వేలు, మెమొంటోను బహుమతిగా అందజేశారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్‌పర్సన్ జి.రజని విఠల్‌రెడ్డి, డైరెక్టర్లు సిహెచ్ వీణ సంగమేశ్వర్ గుప్తా, మనీష్, సిఏఓ శేషారావు, అకాడమిక్ డీన్ రాజశేఖర్, పాఠశాల ప్రిన్సిపాల్ కట్టా రవీందర్‌రెడ్డి, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.